
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
నల్లగొండ
5
బుధవారం 12 నవంబరు 2025
****
గరిష్ఠం 29.5
కనిష్ఠం 19.4



ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588.50 (307.5790)	10,461	51,517
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.60 (4.36)	2,156.06	2,464.91
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.587 (43.5968)	35,233	65,064

ప్రాజెక్టుల నీటిమట్టం

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240



ధాన్యం వాహనాలు లేని మిర్యాల గూడలోని ఓ రైస్‌మిల్లు

నేలవాలిన ఆశలు

వానాకాలం వరికోతల మొదలు.. రేయింబవళ్లు యంత్రాల రొదలు.., రహదారులపై ధాన్యం వాహనాల పరుగులు.. మిల్లుల వద్ద బారులు.. మద్దతు ధర కోసం నిరసనలు.. అధికార యంత్రాంగం పరుగులు.. కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అంతా హడావుడే.. ధాన్యం చేతికొచ్చే సమయంలో రైతుల మోములో ఆనందం.. అంతా పండగ సందడి.. ఇదీ ఒకప్పటి సాగర్ ఆయకట్టు చిత్రం.. ప్రస్తుతం సీన్ మారిపోయింది.. వరుస ప్రకృతి వైపరీత్యాలతో పంట దెబ్బతినడంతో అన్నదాతల ఆశలు గల్లంతయ్యాయి.

- (ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ వ్యవసాయం)

- ప్రతికూల వాతావరణంతో వరి కోతలపై ప్రభావం

నాగార్జునసాగర్ ఆయకట్టులో వరి నేల వాలిపోవడంతో కోతలు నత్తనడక సాగుతున్నాయి. ఎకరం పొలం కోయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడుతుంది. రైతులు పొద్దస్తమానం యంత్రాలకోసం పరుగులు పెట్టాల్సిన పరిస్థితి. 15రోజుల క్రితం మొదలైన కోతలు నేటికి 30 శాతం పూర్తికాలేదు. పంట దెబ్బతినడంతో గింజలు మొలకెత్తడంతోపాటు బూజు వస్తుండంతో రైతులు వీలైనంత త్వరగా పంట కోతలకు పూర్తి చేయడానికి చెమటోడ్చుతున్నారు. అయినా జాప్యమవుతుండడంతో రైతులు నైరాశ్యంలో మునిగిపోతున్నారు. ఇలా అయితే ఇంకా నెల రోజుల వరకు పంట కోతలు నడిచే అవకాశం ఉందని, దీంతో ధాన్యం పనికి రాకుండా పోతుందని రైతులు చెబుతున్నారు.

సగం దిగుబడే..

సాధారణంగా సన్న రకాలు ఎకరానికి 50 బస్తాల ధాన్యం వస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుంది. ప్రస్తుతం పంట స్థితిని అనుసరించి 15 నుంచి 30 బస్తాలు దాటడంలేదని రైతులు పేర్కొంటున్నారు. పండించిన పంటలో సగం మాత్రమే ధాన్యం దిగుబడి వస్తోంది. ఏటా ఈ నెలలో మిర్యాలగూడ డివిజన్‌లో పార్ బాయిల్డ్ వద్ద ధాన్యం ట్రాక్టర్లు బారులు తీరి ఉండేవి. అధికంగా ధాన్యం వస్తే మిల్లర్లు మద్దతు ధర కంటే తక్కువగా కొనుగోలు చేసేవారు. రైతులు నిరసనలకు దిగడంతో మిర్యాలగూడ వెళ్లే అన్ని రహదారుల దిగ్బంధం అయింది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఏ మిల్లు వద్ద ధాన్యం వాహనాలు బారులు కనిపించడంలేదు. మిర్యాలగూడ ప్రాంతంలో సుమారు వంద వరకు రైస్ మిల్లులు ఉన్నాయి. ఒక్కో...

- మిగతా 8వ పేజీలో...

వరి కోత.. రైతులకు మోత

కనగల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): దుక్కి దున్నటం మొదలు పంట కోసేవరకూ ఈ సీజన్‌లో రైతులకు అడుగడుగునా కష్టాలు తప్పడంలేదు. ఇటీవల వరుసగా కురిసిన వర్షాలకు వరిచేను నేల వాలిపోగా, సగం గింజలు పొలంలోనే రాలిపోయాయి. మిగిలిన పంటను దక్కించుకునేందుకు రైతులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీకావు. నేలవాలిన బురద పొలంలో వరిని కోసేందుకు రైతులు చైన్ హార్వెస్టర్ యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో సదరు యంత్రాలకు డిమాండ్ బాగా పెరిగింది. గంటకు రూ.3 వేల నుంచి రూ.3,500కు అద్దెను పెంచి వసూళ్ల చేస్తున్నారు. సాధారణంగా హార్వెస్టర్ యంత్రాలు ఎకరం పంటను కోసేందుకు గంట సమయం తీసుకుంటే నేటి ప్రతికూల పరిస్థితిలో అదే ఎకరం పంటను కోసేందుకు రెండు గంటలకుపైగా సమయం పడుతుంది. దీంతో



నేలవాలిన వరిని కోస్తున్న హార్వెస్టర్ యంత్రం

రైతులకు మిషన్ కిరాయి డబ్బులు తడిసి మోపెడవుతున్నాయి. పెట్టుబడి ఖర్చులన్నీ తీస్తే రైతులకు మిగిలేది శూన్యమేనని వాపోతున్నారు. మండలవ్యాప్తంగా వానాకాలంలో 32వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టినట్టు ఏవో అమరేందర్‌గౌడ్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలు రైతులను దెబ్బతీశయని పేర్కొన్నారు. 60శాతం వరికోతలు ముగిసాయని తెలిపారు.

రంగుమారినా కొనాల్సిందే!



- ఆదేశాలు జారీచేసిన ప్రభుత్వం
- పాటించని మిల్లర్లపై చర్యలు
- గ్రేడ్-ఏ రకంపైనే ఆసక్తి

(ఆంధ్రజ్యోతి,యాదాద్రి)

వరి కోతలు పూర్తయి పంట చేతికొచ్చే దశలో కురిసిన భారీవర్షాలతో జిల్లాలోని పలు మండలాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలు, మార్కెట్‌యార్డులు, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడవడంతో పాటు కోతకు సిద్ధంగా ఉన్న పొలాలో పంట నేలవాలింది. దీంతో ధాన్యం రంగు మారింది. ధాన్యానికి మొలకలు రాకపోయినా రంగుమారిందనే కారణంతో దిగుమతి చేసుకునేందుకు మిల్లర్లు ఆసక్తి చూపడంలేదు. గ్రేడ్-1 ధాన్యాన్ని మాత్రమే దిగుమతి చేసుకుంటున్నారు. అయితే రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. యాదాద్రి జిల్లాలో మొత్తం 50 రైస్ మిల్లులు ఉన్నాయి. కొంతమంది మిల్లర్లు ధాన్యం నాణ్యతగా లేదని, నూకలు అధికంగా వస్తాయనే కారణంతో కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు అంగీకరించడంలేదనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, ఇతర అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రంగుమారిన ధాన్యాన్ని కూడా దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైతే అంగీకరించడంలేదో ఆ మిల్లర్ల వివరాలు పంపితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

ముమ్మరంగా క్షేత్రస్థాయి తనిఖీలు

మూసీ పరివాహక ప్రాంతంలో వరి నూర్పిడి పనులు పూర్తయి ధాన్యం కాంటా వేసేందుకు సిద్ధంగా ఉంది. ఒక్కో రైతు కనీసంగా 15 రోజులుగా కల్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టి విక్రయించేందుకు సిద్ధం చేశారు. ధాన్యంలో తేమ 13 నుంచి 16 శాతం వరకు ఉన్నా, మిల్లర్లు దిగుమతి చేసుకోవడంలేదని జిల్లా అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలుచేసి, మిల్లులకు తరలించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. డీఆర్డీఏ, మెప్మా, సహకార, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీచేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టే యంత్రాలతో పాటు ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచారు.



అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. దేశ తొలి విద్యా మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఐఐటీ వంటి అత్యున్నత విద్యా సంస్థలు ఆయన హయాంలోనే ఏర్పాటయ్యాయన్నారు. ఆయనకు అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియా, బెంగాలీ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి : వానాకాలం ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఈ నెలతోపాటు డిసెంబరు మొదటి వారం వరకు కొనుగోలు కేంద్రాలకు పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున దీన్ని దృష్టిలో ఉంచుకొని పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, స్థలం, హమాలీల సాకు చూపవద్దని, తాలు, తరుగు పేరుతో కోతలు విధించకూడదన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నారాయణ్ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి విజయేందర్‌రెడ్డి, డీఎస్‌వో వెంకటేష్, డీఎం గోపికృష్ణ, డీసీవో పత్యానాయక్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, జేడీఏ శ్రవణ్, డీఈవో భిక్షపతి, డాక్టర్ ఎం.ఎ.ఖాన్, సయ్యద్ హసన్, ఎండీ.సలీం, ఎం.ఎ.రఫీ, ఉమర్ షరీఫ్, సయ్యద్ జాఫర్, బాబా జియాఉద్దీన్, మసిఉద్దీన్, అహ్మద్ ఖలీమ్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లలో వేగం పెంచాలి

(ఆంధ్రజ్యోతి, పెద్దవూర): ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీచేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట డీసీవో పత్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ఏ.రాజ్‌కుమార్, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, డీటీ శ్రీదేవి, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



చిట్యాలలో రైస్‌మిల్లు నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

చిట్యాల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రైస్‌మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. చిట్యాలలోని శ్రీవెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్‌లో ధాన్యం దిగుమతి జాప్యమైతోందని వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఆర్డీవో అశోక్‌రెడ్డితో కలిసి మిల్లును తనిఖీ చేశారు. లారీ, రైస్‌మిల్లు యజమానులతో మాట్లాడారు. ఏ రోజు వచ్చిన లారీలను ఆ రోజునే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసి కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి భూభారతి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ విజయ, పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

‘చేనేత’కు దిక్కేదీ?

- ప్రచారానికే పరిమితమైన ప్రభుత్వ ప్రకటనలు
- నూలుపై అందని 50శాతం సబ్సిడీ
- ఏళ్లు గడుస్తున్నా చేనేత సంఘాలకు ఎన్నికలు లేవు
- 20న కమిషనర్ కార్యాలయం ముట్టడికి చేనేత సంఘాల పిలుపు



భూదాన్‌పోచంపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి పలు పథకాలను ప్రకటిస్తున్నా అధికారుల మధ్య సమన్వయం కొరవడి క్షేత్రస్థాయిలో అవి కార్మికుల దరి చేరడం లేదు. గత ప్రభుత్వ హయాంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదు. టెస్కో ద్వారా కొనుగోళ్లు లేవు. ప్రైవేట్ రంగంలో వస్త్ర నిల్వలు పేరుకుపోవడంతో చేనేతరంగం అతలాకుతలమైంది. పేటెంట్ హక్కులను పరిరక్షించడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయి. డిజైన్ల చౌర్యానికి పాల్పడుతూ బడా మిల్లులు కాపీ కొట్టడంతో చేనేత వస్త్రాలకు డిమాండ్ పడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినా అవి అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 20న చేనేత, జౌళిశాఖ కార్యాలయం ముట్టడికి చేనేత సంఘాలు పిలుపునిచ్చాయి.

అందని నూలు సబ్సిడీ

కేంద్ర ప్రభుత్వం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌డీసీ) ద్వారా నూలుపై 10శాతం సబ్సిడీ ఇస్తోంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా నూలు, ముడి సరుకులపై 40శాతం రాయితీ ఇస్తూ, నూలుపై 50శాతం సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించినా, అమలు నిబంధనలు కార్మికులకు శాపంగా మారాయి. కార్మికుడు కొనుగోలు చేసిన నూలుపై సబ్సిడీ డబ్బు ఖాతాలో జమ కావాలంటే కనీసం రెండు నుంచి మూడు నెలల సమయంపడుతోంది. దీంతో నానాటికీ పెరిగిపోతున్న నూలు ధరలకు మగ్గం నేసేందుకే కార్మికులు జంకుతున్నారు. నేరుగా ఖాతాల్లోకి సబ్సిడీ జమచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇక్కత్‌కు ప్రింటెడ్ దెబ్బ

చేనేత కార్మికుడి శ్రమ, కళ, నైపుణ్యతకు ప్రతిరూపం పోచంపల్లి పట్టు చీర. నాణ్యతను బట్టి రూ.6 వేల నుంచి రూ.20వేల వరకు పలికే ఇక్కత్ పట్టు చీర ప్రమాదంలో పడింది. పేటెంట్ హక్కు కలిగిన చేనేత డిజైన్లను కొన్ని కంపెనీలు కాపీకొట్టి ప్రింటెడ్ సిల్క్ చీరలను తయారు చేసి, తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఉన్నా ఉపయోగం ఉండటంలేదు. దీంతో చేనేత కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడే పరిస్థితి నెలకొంది. జీఐ (భౌగోళిక సూచిక) కలిగి ఉన్న పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాలతోపాటు 11 రకాల రిజర్వేషన్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిరక్షించాల్సిన అవసరం ఉందని చేనేత సంఘాల నేతలు కోరుతున్నారు. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేనేత సంఘాల నేతలు కలిసి విన్నవించారు.

ఆశించిన స్థాయిలో చేకూరని లబ్ధి

చేనేత కార్మికుడు మృతిచెందితే ‘బున్‌కర్ యోజన’ కింద ఆర్థికసాయం లభించేది. కొన్నిసార్లు ఆపద్బంధు కింద ఆర్థికసాయం చేసేవారు. వీటితోపాటు ప్రధాన..

- మిగతా 8వ పేజీలో...

ఉమ్మడి జిల్లాలో చేనేత కార్మికులు ఇలా..	
జియోట్యాగింగ్ మగ్గాల సంఖ్య	: 7,920
అనుబంధ కార్మికుల సంఖ్య	: 15,935
ఒక్కో మగ్గంపై ముగ్గురు చొప్పున మొత్తం కార్మికులు	: 23,260
సహకార రంగంలోని కార్మికులు	: 13,500
సహకారేతర రంగంలోని కార్మికులు	: 12,000
మొత్తం చేనేత కార్మికులు	: 1,50,000

కృష్ణమ్మ ఉన్నా సాగునీరేదీ?

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



దేవరకొండ మండలం కొమ్మేపల్లిలోని గురుకుల పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

7

నీటి లెక్కలు ఆన్‌లైన్‌లో

- మునిసిపాలిటీలో పన్ను మదింపునకు వినియోగం
- వివరాలు సేకరిస్తున్న అధికారులు

7

రేపటి నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

- ఉమ్మడి జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలు

6

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



నిరాహార దీక్షలో మాట్లాడుతున్న అరుణ

నల్లగొండ టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ (టాప్రా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లింగ అరుణ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఒక్క రోజు నిరాహారదీక్షలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వానికి పెన్షనర్‌లు పలు సమస్యలపై ప్రాతినిధ్యం చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని కోరినా ఇవ్వడం లేదన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్‌చంద్ర మాట్లాడుతూ, పెన్షనర్లకు ప్రభుత్వం హామీ ఇచ్చిన ఈహెచ్‌ఎస్ స్కీం అమలు చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, నాయకులు కుకుడాల గోవర్ధన్, ఎండీ.అబ్దుల్‌ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

గీత వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న పబ్బు వీరస్వామి

నల్లగొండ (కలెక్టరేట్), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కల్లుగీత వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బు వీరాస్వామి, జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. చెట్లపై నుంచి పడి మృతిచెందిన గీత కార్మికుడికి చెందిన కుటుంబాలకు రూ.13కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. ఎక్స్‌గ్రేషియాను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాలన్నారు. మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో తాత్కాలిక, శాశ్వత దివ్యాంగుల నిర్ధారణ పద్ధతిని పునరుద్ధరించాన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోని కల్లు గీత వృత్తిలో ఉన్న కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని, నీరస్కీమ్‌ను సహకార సంఘాల ద్వారా అమలు చేయాలని, పెన్షన్ రూ.5వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. 560 జీవో ప్రకారం సొసైటీలకు భూమి, దుకాణాలకు స్థలాలు, సంక్షేమ నిధులు కేటాయించాలన్నారు. పెన్షన్ దరఖాస్తులు, గుర్తింపు కార్డుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సురిగి చలపతి, నాయకులు పల్లె శంకర్, చింతపల్లి పుల్లయ్య, కుంభం జయరాములు, జోగు సురేందర్, గంట నాగేష్, మారగోని మల్లయ్య బొడిగ బక్క శెట్టి, వనం వెంకన్న, కర్నాటి వెంకటేష్, దోటి పందరి, మిద్దెల రామలింగయ్య, బొడిగె సత్తయ్య, ఉయ్యాల చంద్రయ్య, లెనిన్, కట్కూరి వెంకన్న, బోయపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతన జీవోను సవరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జి.నాగయ్య

నల్లగొండ రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవోను సవరించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో మంగళవారం నిర్వహించిన సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013 నుంచి గడిచిన 12 ఏళ్లలో కనీస వేతనాల జీవోను సవరించలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రెండేళ్లకు జీవోను సవరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుక వచ్చిన భూభారతి చట్టంతో పేద, దళిత, గిరిజనులకు న్యాయం జరగలేదన్నారు. సమావేశంలో సంఘం నాయకులు బొజ్జ చిన వెంకులు, నారి ఐలయ్య, సరోజ, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతి అందాల నెలవు యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట క్షేత్రం సమీపంలోని ప్రకృతి అందాలు పర్యాటకులను అబ్బురపరుస్తున్నాయి. శ్రీలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న భక్తులను ఆలయ పరిసర ప్రాంతాల చుట్టూ కొండలు, ఎత్తయిన భవంతులు, గడ్డి చెరువు ఆకట్టుకుంటున్నాయి. పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకర వాతావరణాన్ని ప్రకృతి ప్రేమికులు ఆస్వాదిస్తున్నారు.

ఫోటో: ఆంధ్రజ్యోతి-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, యాదాద్రి.

పొలం వద్ద స్టార్టర్‌బాక్స్‌లో పాము

మఠంపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో ఓ రైతు పొలంలో స్టార్టర్ బాక్సులో పాము కనిపించింది. గ్రామానికి చెందిన ఓ రైతు మోటరు రిపేరు రావడంతో స్థానికంగా ఉన్న ఎలక్ట్రీషియన్ జలీల్‌కు సమాచారం ఇచ్చాడు. మంగళవారం రైతు పొలానికి వెళ్లిన ఎలక్ట్రీషియన్ ప్యానెల్ బాక్సును తెరవగానే అందులో ఉన్న విష తాచుపాము బుస కొట్టింది. భయందోళనకు గురైన జలీల్ తప్పించుకొని బాక్సును పగులగొట్టి పామును చంపారు. రైతులు వ్యవసాయ పొలాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల అధికారులు సూచిస్తున్నారు.



రఘునాథపాలెంలోని రైతు పొలంలో స్టాటర్ బాక్సులో పాము

భూమిలో వాటా ఇవ్వలేదంటూ కుమారుడి నిరసన



కొమ్మాల గ్రామంలో తల్లి ఇంటి ముందు ధర్నా చేస్తున్న కుమారుడు ఉపేందర్, ఆయన భార్యా, పిల్లలు

అర్వపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): భూమిలో వాటా ఇవ్వడంలేదంటూ కుమారుడు భార్యాపిల్లలతో కలిసి తల్లి ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన కన్నెబోయిన మంగమ్మకు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు ఉపేందర్ తనకు వాటా ఇవ్వకుండా తల్లితో పాటు తమ్ముడు కిరణ్ ఇబ్బందిపెడుతున్నారని మంగళవారం తల్లి ఇంటి ఎదుట నిరసనకు దిగారు. వంశపారంపర్యంగా వస్తున్న భూమిలో వాటా ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నారని ఆరోపించారు. తనకు రావాల్సిన భూమిని పంపకం చేయకుండా అన్యాయం చేస్తున్నారని, తన వాటాకు రావాల్సిన భూమిని ఇప్పించాలని కోరారు.

360 కిలోల నల్లబెల్లం, పటిక బెల్లం స్వాధీనం

రామగిరి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నాటుసారా తయారీకి వినియోగించే 360 కిలోల పటిక, నల్లబెల్లంను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రాకేష్ మంగళవారం తెలిపారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం కుదాబాక్షపల్లి గ్రామానికి చెందిన పాండు తన కారులో హైదరాబాద్ నుంచి మండలంలోని పలు తండాలకు సరఫరా చేసేందుకు నల్లబెల్లం, పటికను తీసుకొస్తుంటాడు. ఎక్సైజ్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ ఆదేశాల మేరకు కుదాబాక్షపల్లి నుంచి శివన్నగూడెం రోడ్డు వైపు రూట్‌వాచ్ నిర్వహించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పాండు వద్ద నుంచి నల్లబెల్లం, పటికతో పాటు కారును స్వాధీన చేసుకుని నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించామన్నారు. ఈ సందర్భంగా సీఐ రాకేష్ మాట్లాడుతూ చట్టవ్యతిరేకమైన నాటుసారా తయారు చేసినా, అందుకు ఉపయోగించే ముడి సరుకులు విక్రయించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో ఎస్‌ఐ మల్లేష్, సిబ్బంది శ్రీను, మహేష్, మనోహర్ తదితరులు ఉన్నారు.



నాటుసారా తయారీ ముడిసరుకును ప్రదర్శిస్తున్న పోలీసులు

గుండెపోటుతో రైతు మృతి

హుజూర్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామంలో గుండెపోటుతో రైతు మృతి చెందాడు. గ్రామానికి చెందిన రైతు జిట్టబోయిన జానకిరామయ్య(82) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతదేహంపై పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



జానకిరామయ్య(ఫైల్)

అంతర్రాష్ట్ర గంజాయి ముఠా సభ్యుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న మిర్యాలగూడ డీఎస్పీ చరమందరాజు

మిర్యాలగూడ అర్బన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : గంజాయి విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ 16 మంది నిందితుల వివరాలను మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచర్ల మండలకేంద్రానికి చెందిన ఉప్పుటోళ్ల అమరలింగంకు విశాఖపట్నం జిల్లాలో గంజాయి కొనుగోలు చేసి పరిచయస్తులైన మిర్యాలగూడకు చెందిన కొంతమంది యువకులకు విక్రయిస్తున్నాడు. యువకులు తమకు అవసరమైన మేరకు తాగి, మిగతాది ఇతరులకు విక్రయించేవారు. మిర్యాలగూడ పట్టణం సీతారాంపురం కాలనీకి చెందిన మహ్మద్ జునేద్‌అలీ, మహ్మద్ తాజుద్దీన్, శాంతినగర్‌కు చెందిన మహ్మద్‌గౌస్, భాగ్యనగర్‌కు చెందిన షేక్ జావిద్, బొడ్డు శ్యామ్, బొమ్మాజీ గౌతమ్‌నందా, ఎన్నెస్పీ క్యాంప్‌కు చెందిన పులిజాల లక్ష్మీనారాయణ అలియాస్ సాయి, బంగారుగడ్డకు చెందిన నాశబోయిన గణేష్‌లు ఎండుగంజాయి ప్యాకెట్లతో మంగళవారం మధ్యాహ్నం ఎన్నెస్పీ క్యాంప్ పక్క నిర్మానుష్య ప్రదేశంలో ఉండగా సమాచారం అందడంతో పోలీసులు వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. అమరలింగం వద్ద కొనుగోలు చేస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో 9 మంది నిందితులను అరెస్టు చేసి వారినుంచి 1.1 కిలో ఎండుగంజాయి ప్యాకెట్లు, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.940నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు.

● స్థానిక ఓ వెంచర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు యువకులను పట్టుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సాయిరామ్ ద్వారా మిర్యాలగూడకు చెందిన ఆరుగురు యువకులు గంజాయికి అలవాటుపడ్డారు. ఎప్పటి మాదిరే సాయిరామ్ నుంచి 1.4 కిలోల గంజాయిని రూ.7200లకు కొనుగోలు చేసి పంచుకుంటున్న క్రమంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ రాజశేఖరరాజు తెలిపారు. నిందితుల్లో మిర్యాలగూడకు చెందిన షేక్ అఫ్రోజ్, షేక్ ఫైమద్, ననావత్ అశోక్, మహ్మద్ నసీరొద్దీన్, వల్లవాయి నవీన్, మల్లెబోయిన రాకేష్‌లు ఉన్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సాయిరామ్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన కేసుల్లో రెండున్నర కిలోల గంజయిని స్వాధీనపర్చుకొని నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐలు నాగభూషణరావు, సోమనర్సయ్య, ఎస్‌ఐలు సైదిరెడ్డి, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి కేసులో బాలుడు

కేతేపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : గంజాయి రవాణా చేస్తున్న నలుగురు యువకులతో పాటు మైనర్ బాలుడిని నల్లగొండ జిల్లా కేతేపల్లి పోలీసులు పట్టుకున్నారు. మరో నలుగురు పరారయ్యారు. ఇందుకు సంబంధించి నల్లగొండ డీఎస్పీ కే.శివరాంరెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శాలిగౌరారం మండలం వంగమర్తికి చెందిన సోము సాయితేజ ఒడిషా రాష్ట్రంలో గంజాయిని తెచ్చి విక్రయిస్తున్నాడు. తనకు తోడుగా స్వగ్రామానికి చెందిన అయిలపాక ప్రభును ఆంధ్రా, ఒడిషా సరిహద్దుల్లో తీసుకెళ్లి గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తూ లాభాలు ఆర్జించారు. ఈ క్రమంలో వారికి సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పగిడిమర్రి మహేష్, కేతేపల్లి మమండలం బండపాలెం గ్రామానికి చెందిన వంగూరి ప్రేమ్‌కుమార్, కాసనగోడు గ్రామానికి చెందిన శ్రీపతి ఉదయ్‌తో పాటు ఓ మైనర్ బాలుడు పరిచయమయ్యారు. వీరంతా కలిసి గంజాయి సేవిస్తూ ఉమ్మడిగా వ్యాపారం చేసి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. సాయితేజ, అయిలపాక ప్రభు నుంచి 10రోజుల క్రితం కొనుగోలు చేసిన రెండున్నర కిలోల గంజాయిని సాయితేజ ఇంట్లో దాచిపెట్టారు. వారు తాగగా మిగిలిన కిలోన్నర గంజాయిని పంచుకుని కేతేపల్లి మండలం గుడివాడ మీదుగా సూర్యాపేట జిల్లాకేంద్రానికి మూడు బైక్‌లప ఏడుగురు వెళ్తున్నారు. కేతేపల్లి ఎస్‌ఐ సతీష్ తన సిబ్బందితో ఇప్పలగూడెం వద్ద మకాం వేసి వారిని పట్టుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో నారగోని వేణు, శ్రీపతి ఉదయ్‌లు పరారు కాగా సోము సాయితేజ, అయిలపాక ప్రభు, పగిడిమర్రి మహేష్, వంగూరి ప్రేమ్‌కుమార్‌తో పాటు మైనర్ బాలుడు పట్టుబడ్డారు. వీరినుంచి కిలోన్నర గంజాయి, రెండు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ శివరాంరెడ్డి వివరించారు. సమావేశంలో శాలిగౌరారం సీఐ కె.కొండల్‌రెడ్డి కేతేపల్లి ఎస్‌ఐ సతీష్ పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

నల్లగొండ జిల్లాలో మంగళవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. మృతుల్లో గీత కార్మికుడు, రైతు, పంచాయతీ పంప్ ఆపరేటర్, ఒక బాలుడు ఉన్నారు. అజాగ్రత్త, అతివేగం వల్లే ప్రమాదాలు జరిగాయి.

నార్కట్‌పల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు ఢీకొని గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాలు ప్రకారం కట్టంగూరు మండలం ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన మన్నెం శ్రీశైలం(40) కల్లుగీత కార్మికుడిగా పనిచేస్తున్నాడు. పనినిమిత్తం ద్విచక్రవాహనంపై నార్కట్‌పల్లి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నాడు. సన్‌షైన్ కాలనీ సమీపంలోని పెట్రోలు బంకు వద్ద వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ(ఎలక్ట్రికల్) బస్సు ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలై శ్రీశైలం అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రీశైలం భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



శ్రీశైలం(ఫైల్)

కుమారుడి దుర్మరణం, తండ్రికి గాయాలు

కనగల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కనగల్ మండల కేంద్ర సమీపంలోని బ్రిడ్జిపై ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొట్టిన ఘటనలో పదేళ్ల బాలుడు మృతి చెందగా, అతని తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ రాజీవ్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొండమల్లేపల్లి మండలం డీఎంకుంటకు చెందిన ఏకుల త్రివేణ్ నార్కట్‌పల్లి నుంచి స్వగ్రామానికి కుమారుడితో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. మార్గమధ్యలో కనగల్ వాగు బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్ నడుపుతున్న త్రివేణ్‌కు రెండు కాళ్లు విరిగిపోగా, వెనుక కూర్చున్న కుమారుడు రూపజ్(10)కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో వీరిని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ రూపజ్ మృతి చెందగా, త్రివేణ్‌కు వైద్యులు చికిత్సను అందిస్తున్నారు. కనగల్ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ పెదగోని మహేందర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని ఎస్‌ఐ తెలిపారు. ఆటోడ్రైవర్ మహేందర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. రూపజ్ తల్లి సుమలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కారుఢీకొని పంప్ ఆపరేటర్

వేములపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలో కారు ఢీకొని గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ మృతి చెందాడు. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన అక్కనపల్లి బజారయ్య(54) గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. వేతనం బ్యాంక్ అకౌంట్‌లో జమకాగా మంగళవారం తెచ్చుకునేందుకు వేములపల్లి మండలకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌కు బయలుదేరాడు. ఈ క్రమంలో సల్కునూరు ఎక్స్‌రోడ్డు వద్ద బస్సు ఎక్కిన బజారయ్య శెట్టిపాలెం ఎక్స్‌రోడ్డు వద్ద బస్సు దిగి నార్కట్‌పల్లి- అద్దంకి రహదారి దాటుతుండగా నల్లగొండ వైపు నుంచి మిర్యాలగూడ వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో బజారయ్య తీవ్రంగా గాయపడగా స్థానికులు 108 వాహనంలో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే బజారయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బజారయ్య కుమారుడు నాగయ్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు పోలీసులు అప్పగించారు.



బజారయ్య(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో రైతు

చింతపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రైతు మృతి చెందాడు. ఎస్‌ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి మండలం దేవత్‌పల్లి గ్రామానికి చెందిన రైతు ఎరుకుల రాములు(45) పని నిమిత్తం ద్విచక్రవాహనంపై దేవత్‌పల్లి నుంచి చింతపల్లికి తిరిగి వెళ్తున్నాడు. నసర్లపల్లిగేట్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తలకు తీవ్రగాయాలై రాములు అక్కడికక్కడే మృతి చెందారు. రాములు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేపటి నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

● ఉమ్మడి జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలు



నల్లగొండ, భువనగిరి టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ) డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షలు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జరుగనున్నాయి. నవంబరు 13వ తేదీ నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేసిన 30 పరీక్ష కేంద్రాల్లో 16,827 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 12, యాదాద్రి భువనగిరి జిల్లాలో 9, సూర్యాపేట జిల్లాలో తొమ్మిది పరీక్ష కేంద్రా లు ఏర్పాటు చేశారు. వీటిలో 5,400 మంది మొదటి సెమిస్టర్, 5,830 మంది మూడో సెమిస్టర్, 5,597 మంది విద్యార్థులు ఐదో సెమిస్టర్ పరీక్షలు రాయనున్నారు. అలాగే అవే సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు కూడా జరగుతాయి. మొదటి రోజున ఉదయం 10 నుంచి ఒంటి గంటల వరకు మూడవ సెమిస్టర్, మధ్యాహ్నం 2 నుంచి 5గంటల వరకు మూడో సెమిస్టర్, మరుసటి రోజు ఉదయం బ్యాక్‌లాగ్ పరీక్షలన్నీ కొనసాగుతాయి. అదే క్రమంలో పరీక్షలన్నీ కొనసాగుతాయి. పరీక్షలలో అవకతవకల నివారణకు సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసినట్లు ఎంజీయూ అధికారులు తెలిపారు.

మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

కోదాడ టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో వాహనం నడిపిన ఒకరికి కోర్టు ఒకరోజు జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించినట్లు సూర్యాపేట జిల్లా కోదాడ ట్రాఫిక్ ఎస్‌ఐ అంజిరెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం మత్తులో వాహనం నడుపుతున్న ఒకరిని కోదాడ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి సీహెచ్ సత్యనారాయణ ఎదుట ప్రవేశపెట్టగా అతడికి ఒకరోజు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

● సూర్యాపేటక్రైం : డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఐదుగురిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా మరో ముగ్గురికి జరిమానా విధించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్ర ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒకరికి రెండు రోజుల జైలుశిక్ష అదేవిధంగా రూ.1000 జరిమానా, మరో ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున రూ.3వేలు జరిమానా విధించామన్నారు. వాహనదారులు మద్యం మత్తులో వాహనం నడపవద్దన్నారు.

వేములకొండ పీహెచ్‌సీలో అగ్నిప్రమాదం

వలిగొండ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగింది. దీంతో రూ.2లక్షలు విలువైన ఆస్తి నష్టం జరిగింది. ఆరోగ్య కేంద్రంలో సోమవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. విధులు నిర్వహిస్తున్న హెచ్‌ఈవో రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ స్వామి గమనించి స్థానికుల సహాయంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే రూ.2లక్షలు విలువైన ఇన్వెర్టర్, స్టెబులైజర్, వీల్‌చైర్స్ కర్టన్‌లు కాలిపోయాయి. కొంతసేపటికి మంటలు అదుపులోకి వచ్చాయి. ఈ ఘటనలో రమేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

దేవరకొండలో దొంగతనం

దేవరకొండ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో నేతాళ్ల నాగరాజు ఇంట్లో మంగళవారం చోరీ జరిగింది. నాగరాజు కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోని రూ.30వేల నగదు అపహరించారని బాధితుడు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ వెంకటరెడ్డి తెలిపారు.

108లో ప్రసవం

అడ్డగూడూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలో 108 వాహనంలో ఓ మహిళ ప్రసవించింది. వివరాలు ఇలా ఉన్నాయి. కోటమర్తి గ్రామానికి చెందిన ఎండీ ప్రవీణకు పురిటినొప్పులు రావడంతో 108 వాహనానికి సమాచారం అందించారు. 108 సిబ్బంది ఆమెను సూర్యాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. ఈఎంటీ భగత్ అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. మార్గమధ్యలోనే ఆమె పాపకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని 108 వాహన సిబ్బంది తెలిపారు. ప్రసవానంతరం మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. తెలిపారు సకాలంలో స్పందించి ప్రసవం చేసిన 108 సిబ్బంది, పైలట్ సోమేశ్వర్‌కు ప్రవీణ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బీటెక్ చదివాడు, విలాసాల కోసం దొంగగా మారాడు

● బంగారం చోరీ కేసులో అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాకపోవడంతో విలాసవంతమైన జీవితం గడిపేందుకు ఓ యువకుడు దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కాడు. కాగా దొంగతనం సొత్తుతో బెట్టింగ్‌లకు పాల్పడుతూ డబ్బు పోగొట్టుకుని చివరకు కటకటాలపాలయ్యారు. మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్‌రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. దీంతో అనేక ఉద్యోగాలకు ప్రయత్నించి అవి రాకపోవడంతో దొంగగా మారాడు. బెట్టింగ్ ఆడుతూ బానిసగా మారి దొంగతనంతో వచ్చిన సొమ్మును విక్రయించి బెట్టింగ్ ఆడుతూ పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో ఈ నెల 5న ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్లగా గమనించిన మల్లికార్జున్‌రెడ్డి ఇంటి తాళం పరిసర ప్రాంతంలో కనుగొని ఇంట్లోకి ప్రవేశించాడు. బంగారు ఆభరణాలు, రూ.90వేల నగదు చోరీ చేశాడు. కాగా ఇదే నేరస్తుడు మల్లికార్జున్‌రెడ్డి చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం, అనంతగిరి మండలం అమీనాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లు లక్ష్యంగా చేసుకుని చోరీలు చేసేవాడు. కాగా వేపలసింగారంలో దొంగిలించిన బంగారాన్ని కరగబోసి వాటిని విక్రయించేందుకు మిర్యాలగూడ వెళుతుండగా మంగళవారం ఎస్‌ఐ మోహన్‌బాబు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో పట్టుబడ్డాడు. అనంతరం అతడిని విచారణ చేయగా పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసినట్లు విచారణలో తేలిందన్నారు. బీటెక్ చదివినా ఉద్యోగం రాకపోవడంతో ఇంటివద్దనే ఉంటూ విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు మల్లికార్జున్‌రెడ్డి దొంగతనాలు ఎంచుకొని వచ్చిన డబ్బుతో బెట్టింగ్‌లు ఆడుతూ డబ్బులు పోగొట్టుకున్నాడని సీఐ చరమందరాజు తెలిపారు. కాగా నిందితుడి వద్ద నుంచి రూ.2,85 లక్షల నగదు, సెల్‌ఫోన్, స్కూటర్, 51.78 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించినట్లు సీఐ తెలిపారు.

గణితం.. నేర్చుకొండిలా

● విద్యార్థులకు లెక్కలు చెప్పిన యాదాద్రి జిల్లా కలెక్టర్



విద్యార్థులకు గణిత పాఠాలు బోధిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భూదాన్‌పోచంపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ లెక్కల మాస్టారుగా మారి మంగళవారం పాఠాలు బోధించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలెక్టర్ హనుమంతరావు భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి తానూ విద్యార్థిగా, క్యూలైన్‌లో నిలిచి మధ్యాహ్న భోజనం పట్టుకొని వారితోనే తిన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, విద్యార్థుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు చేపడుతున్న చర్యలపై ఆరాతీశారు. విద్యార్థులకు గణిత పాఠాలు బోధించి ఉపాధ్యాయుడిగా వ్యవహరించారు. విద్యార్థులకు సరళమైన రీతిలో లెక్కలు చెప్పారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలు వండుతున్నారా? అని నిర్వాహకులను అడిగారు. బడిబాట కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాలి

డీఈవో కే.సత్యనారాయణ



చెస్ పోటీలను ప్రారంభిస్తున్న యాదాద్రి భువనగిరి డీఈవో సత్యనారాయణ

భువనగిరి గంజ్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని డీఈవో కే.సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లాస్థాయి పాఠశాల క్రీడల అండర్-14, 17 బాల బాలికల చెస్ టోర్నీని ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాస్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో కూడా విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు వెళ్లాలన్నారు. పోటీలకు ఉమ్మడి జిల్లా చెస్ క్రీడాకారులు 60మంది హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి కందాడి దశరథరెడ్డి, చెస్ ఆర్బిటర్ మట్టయ్య, కే.వెంకటరమణ, శిరీష, ప్రతిభ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ప్రోత్సాహకానికి ప్రత్యేక పాలసీ

● సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్



పోటీలను ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్

మిర్యాలగూడ టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): క్రీడల ప్రోత్సాహకానికి ప్రభుత్వం ప్రత్యేక పాలసీ రూపొందించిందని సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ్ అన్నారు. పట్టణంలోని గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న బీసీ గురుకులాల జిల్లాస్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలన్నారు. ప్రభుత్వాలు ప్రకటించిన నూతన క్రీడాపాలసీతో ఆటల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అండర్-14, అండర్-19 విభాగాల్లో డిస్కస్‌త్రో, హైజంప్, లాంగ్‌జంప్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు శ్రావణి, గాయత్రి, స్పందన మొదటిస్థానాల్లో నిలిచారని ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంఈవోలు బాలునాయక్, బాలు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ఆర్టీఐపై అవగాహన

భువనగిరి (కలెక్టరేట్), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాల వారీగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. బుధవారం యాదాద్రి కలెక్టరేట్‌కు నలుగురు సమాచార కమిషనర్లు రానున్నారు. ఉదయం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని అనంతరం కలెక్టరేట్‌లో అన్ని శాఖల ప్రజా సమాచార అధికారులు, అప్పిలేట్ అధికారులతోపాటు ఇతర అధికారులకు అవగాహన కల్పిస్తారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మధ్యాహ్నం విచారణ చేపడ్తారు. అవగాహన సదస్సులో రాష్ట్ర సమాచార కమిషనర్లు వీ.శ్రీనివాసరావు, మోహిసినా పర్వీన్, దేశాల భూపాల్ రెడ్డి, బోరెడ్డి అయోధ్య రెడ్డి పాల్గొంటారు.

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు



హారతి ఇస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్యకల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో నిత్య తిరుకల్యాణపర్వాలను పాంచారాత్రగమశాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి, ముఖ మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేశారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.22,66,488 ఆదాయం సమకూరినట్లు ఈవో వెంకట్రావు తెలిపారు.

మఠంపల్లి: మట్టపల్లి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో స్వామివారి నిత్యకల్యాణాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్య కల్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. పార్వతీసమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న గీతామూర్తి



పార్టీ నేతలతో ఆలయం వెలుపల గీతామూర్తి

బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతమూర్తి దంపతులు కార్తీక మాసం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కాదూరి అచ్చయ్య, యాదిరెడ్డి, కిసాన్‌మోర్చ అధ్యక్షుడు కిషన్‌నాయక్, శ్యాంసుందర్, పట్నం శ్రీను, గుంటిపల్లి సత్యం, గుజ్జ రాంనర్సయ్య, వేముల నరేష్, కృష్ణ ఉన్నారు.

మధ్యలోనే పర్యటన ముగించుకొని..

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థాన అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి స్వదేశానికి తిరిగి వచ్చారు. ఆయనతోపాటు డీఈవో (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) దోర్బల భాస్కరశర్మ మంగళవారం విధుల్లో చేరారు. సెప్టెంబరు 25నుంచి మంగళవారం వరకు ఇద్దరూ విదేశాల్లో స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. వీరి పర్యటన ఈ నెలాఖరు వరకు ఉండగా దేవస్థానంలో ఇటీవల జరిగిన ఘటనల నేపథ్యంలో తిరిగి వచ్చారు.



నీటి లెక్కలు ఆన్‌లైన్‌లో

నీటి పన్ను లెక్కలను కంప్యూటర్లలో నిక్షిప్తం చేసేందుకు మునిసిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకూ నీటి పన్ను వివరాలను ఆఫ్‌లైన్ (పుస్తకాలు/లెడ్జర్లు)లో నమోదు చేసేవారు. అయితే రికార్డులు చెరిగిపోవడం, కాగితాలు చినిగిపోవడంతో పన్ను సేకరణ, వివరాల వెల్లడిలో అయోమయం నెలకొనేది. ఇక మొన్నటి వరకూ మునిసిపల్ కుళాయిల ద్వారానే నీటి సరఫరా జరగగా, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారానూ పల్లెలతో పాటు పట్టణంలో పలు కాలనీలకు నీటి సరఫరా జరుగుతోంది.

(ఆంధ్రజ్యోతి - మిర్యాలగూడ టౌన్)

మారుతున్న కాలంతోపాటు, అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికత చెల్లింపులన్నింటినీ డిజిటలైజ్ చేసింది. ఈ నేపథ్యంలో గృహ, వ్యాపార సంస్థల యజమానులు తమ ఆస్తులకు సంబంధించి పన్ను చెల్లింపులను ఆన్‌లైన్ ద్వారానే చేస్తున్నారు. ఆస్తి అందుకు మునిపాలిటీ లేదా కార్పొరేషన్ అసెస్‌మెంట్ నెంబరు జారీ చేసేది. సదరు నెంబరు ద్వారా ప్రపంచంలో ఎక్కడున్నా నేరుగా పన్ను చెల్లించే వీలుండేది. అయితే ఆస్తి పన్ను ఆన్‌లైన్లో చెల్లించిన యజమానులు నీటి పన్ను చెల్లించేందుకు సిద్ధపడగా, అసెస్‌మెంట్ నెంబరులేని కారణంగా ఆయా చెల్లింపులు తిరస్కరణకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో మునిసిపాలిటీల పరిధిలోని నల్లాలన్నింటి వివరాలను ఆన్‌లైన్ చేయాలంటూ పురపాలక శాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు.

పట్టణంలో 48 వార్డులు.. లక్షా నలభై వేల జనాభా

మిర్యాలగూడ మునిసిపాటీలీ పరిధిలో 48 వార్డులుండగా, జనాభా 1,40,720కు చేరింది. ఇక పట్టణంలో 20050 నల్లా కనెక్షన్లు ఉన్నాయి. కమర్షియల్ కనెక్షన్స్ 76 ఉండగా మరో ఏడు ఇండస్ట్రియల్ కనెక్షన్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. పట్టణానికి నిత్యం 14.50 ఎంఎల్‌డీ నీటి సరఫరా జరుగుతోంది. పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌తోపాటు అవంతీపురంలోని మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా పట్టణానికి నీటి సరఫరా జరుగుతోంది. పట్టణ పరిధిలోని 70శాతం నల్లాలకు నిత్యం నీటి సరఫరా జరుగుతుండగా, 30శాతం రోజు విడిచి రోజు తాగు నీటిని గంట సేపు సరఫరా చేస్తున్నారు. ఇక పట్టణంలోని 48 వార్డులను 35 బ్లాకులుగా విభజించిన అధికారులు నల్లాలు, యజమానుల పూర్తి వివరాలను సేకరించి, వార్డు ఆఫీసర్ల సహకారంతో ఆన్‌లైన్లో పొందుపరిచి శాశ్వత (అసెస్‌మెంట్) నెంబరు జారీ చేయనున్నారు.



మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయం

నీటి లెక్కలిలా..

మిర్యాలగూడ పట్టణ పరిధిలో 387 చేతి పంపులు (బోర్లు) ఉండగా అందులో 358 వినియోగంలో ఉండగా, మరో 29 బోరు పంపులకు మరమ్మతులు చేయిస్తున్నారు. ఇక 97 పవర్ బోర్లలో 75 వినియోగంలో ఉండగా 22 పవర్ బోర్లు పని చేయడంలేదు. ఇక పట్టణంలోని 18 వాటర్ ట్యాంకులుండగా, నీటి ఎద్దడి ఏర్పడిన తరుణంలో ఆయా వార్డులకు నీటిని సరఫరా చేసేందుకు ట్యాంకర్లను వినియోగించనున్నారు. మునిసిపాలిటీకి చెందిన వాటర్ ట్యాంకర్లతో పాటు అదనంగా అద్దె ట్యాంకర్లను వినియోగించనున్నారు.

వివరాలు సేకరిస్తున్న అధికారులు

నీటి ఎద్దడి రానివ్వం



ఆస్తి పన్ను తరహాలో నీటి పన్ను చెల్లింపులు ఆన్‌లైన్లో జరిపే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నాం. మునిసిపల్ నల్లాలతోపాటు మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా పట్టణ ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నాం. ప్రస్తుతం పట్టణంలోని అన్ని కాలనీలకు మంచి నీటి సరఫరా జరుగుతోంది. అయితే నీటి లభ్యత, పైప్‌లైన్ల ఏర్పాటుకు అనుగుణంగా నీరందిస్తున్నాం. భవిష్యత్‌లో 24/7 నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. డ్రింక్ డైరెక్ట్ ఫ్రమ్ ట్యాప్(డీడీఎఫ్‌టీ) విధానాన్ని పరిశీలిస్తున్నాం. నీటి వృథాను అరికట్టేందుకు పట్టణ ప్రజలు సహకరించాలి.

గణవేణి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్, మిర్యాలగూడ.

నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం



తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం. పట్టణ పరిధిలోని చేతిపంపులు, పవర్ బోర్లన్నీ వినియోగంలోకి తేవడంతోపాటు, నీటి లభ్యత స్థలాలను గుర్తించి అందుకవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలకు అవసరమైన నీటిని సరఫరా చేయడంతోపాటు నీటిపన్ను చెల్లింపులను సులభతరం చేసేందుకు నల్లాలు, యజమానుల వివరాలను ఆన్‌లైన్లోకి ఎక్కిస్తున్నాం.

వెంకన్న, మునిసిపల్ ఇంజనీర్, మిర్యాలగూడ.

తలాపునే కృష్ణమ్మ.. అయినా సాగునీరేదీ?

● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
● సమస్యలపై జనంబాటలో ఆరా



నెల్లికల్ లిఫ్టు మ్యాప్‌ను పరిశీలిస్తున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తిరుమలగిరి(సాగర్), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తలాపునే కృష్ణమ్మ పారుతున్నా, ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించకపోవడం ప్రభుత్వాల వైఫల్యమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం రాత్రి ఆమె నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండలంలోని నెల్లికల్ లిఫ్టు పనులు జరుగుతున్న పంప్‌హౌస్ ప్రాంతానికి స్థానిక రైతులు, జాగృతి నాయకులతో కలిసి వచ్చారు. లిఫ్టు పనులు నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు సాగునీటికోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి నాటి సీఎం కేసీఆర్ ఎడమకాల్వ ద్వారా సాగునీరు అందని సుమారు 25వేల ఎకరాలకు నీరందించేలా నెల్లికల్ లిఫ్టును ప్రారంభించారన్నారు. ఈ క్రమంలోనే సాగర్ ఉపఎన్నిక ముందు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే గత ప్రభుత్వంలో జిల్లా మంత్రిగా పనిచేసిన జగదీ‌ష్‌రెడ్డి త్వరగా పూర్తి చేయించాల్సినప్పటికీ పట్టించుకోలేదన్నారు. లిఫ్టును ఏడాది లోపు పూర్తి చేయిస్తానని, లేదంటే తన పదవికి రాజీనామా చేస్తానని అప్పట్లో మంత్రి జగదీ‌ష్‌రెడ్డి చేసిన వాగ్దానాన్ని ఆమె గుర్తుచేశారు. లిఫ్టుకు శంకుస్థాపన చేసి సుమారు నాలుగున్నరేళ్లు దాటిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్నా, లిఫ్టు పూర్తిచేయడంలో ఆ పార్టీ చిత్తశుద్ధితో పనిచేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లిఫ్టు పనులను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పత్తి రైతులతో ఆమె మాట్లాడారు. తిరుగు ప్రయాణంలో ఆమె సమ్మక్క సారక్క స్టేజీ వద్ద వన దేవతలకు పూజలు చేశారు. ఆమె వెంట స్థానిక రైతులు, జాగృతి నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్‌అండ్ ప్యాకేజీ అందజేయాలి

చందంపేట, నాంపల్లి: నక్కలగండి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోయిన రైతులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందజేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె చందంపేట మండలంలోని నక్కలగండి, నాంపల్లి మండల పరిధిలోని లక్ష్మణాపురం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2005-06 సంవత్సరంలో ప్రారంభమైన నక్కలగండి ప్రాజెక్టు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నేటికీ పూర్తికాకపోవడం బాధాకరమన్నారు. ప్రాజెక్టు పూర్తయితే నల్లగొండ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, అనేక గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు. నల్లగొండ జిల్లాలో అనేక గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రాజెక్టు పూర్తయితేనే ఫ్లోరైడ్ శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మార్కెట్ ధరను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు ప్రారంభంలో మైనర్లుగా ఉన్న పిల్లలు ప్రస్తుతం మేజర్‌లుగా మారారని, వారికి కూడా నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నక్కలగండితండా ముంపు బాధితులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాంపల్లి మండల పరిధిలోని లక్ష్మణాపురం ప్రాజెక్టు పనులు నిలిచిపోవటంతో అక్కడికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. భూనిర్వాసితులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు ఇక్కడికి వచ్చానని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి లక్ష్మణాపురం బాధితులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం అందరం చర్చించి ఒక తేదీ నిర్ణయించుకుని నల్లగొండలోనైనా, హైదరాబాద్‌లోనైనా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి సాధించుకుందామని ఆమె హామీ ఇచ్చారు.

కొమ్మేపల్లి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి

దేవరకొండ: నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం కొమ్మేపల్లి గిరిజన గురుకుల పాఠశాలను మంగళవారం కల్వకుంట్ల కవిత జనబాట కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. మొదటగా దేవరకొండ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కవిత కొమ్మేపల్లి గిరిజన బాలుర పాఠశాల, కళాశాలను సందర్శించారు. మొదటగా పాఠశాలను సందర్శించి ఇన్‌చార్జి ప్రిన్సిపల్ హనుమంతురెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

హాకీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నార్కట్‌పల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని అక్కెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ఏడో తరగతి చదువుతున్న మర్రి జగదీశ్ అండర్ 14విభాగంలో, అండర్ 17 విభాగంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మనోజ్, శ్రీచరణ్ ఈ నెల 7వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు కరీం తెలిపారు. డిసెంబర్‌లో ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో వారు పాల్గొననున్నట్లు కరీం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారులు..

మిర్యాలగూడ టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎంబీఏ ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో 20మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దగ్గుబాటి విమల తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో నేవిరెడ్డి, నదియా, హాస్మి, ఆరాధ్య, లోహిత, బాలుర విభాగంలో అక్షిత్‌రెడ్డి, తానిష్‌రతన్, దీపక్‌నాయుడు, కార్తికేయ, గయాసుద్దీన్‌లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఇక అండర్-17 బాలికల విభాగంలో చందన, యశస్వినీ, చైత్ర, శ్రావ్య, ప్రియాంక, బాలుర విభాగంలో శశాంక్, అఖిలేష్, అన్విత్‌నిహాల్‌రెడ్డి, సాయిఉద్విఅభిరామ్, శుశాంత్ గౌతమ్‌లు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కోచ్ మారబోయిన రామకృష్ణ, ప్రశాంత్, నవీన్‌కుమార్, శరన్‌కుమార్, వెంకటరెడ్డి, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా గుంతలు

● ప్రమాదం బారిన పడుతున్న వాహనాదారులు ● మరమ్మతు చేపట్టాలని వినతి



బస్వాపూర్ శివారులో కయ్యాలుగా మారిన రోడ్డు అంచులు

భువనగిరి రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో రోడ్డుకు ఇరువైపులా గుంతలు ప్రమాదకరంగా మారాయి. 2009లో భువనగిరి నుంచి హుస్నేనాబాద్ మీదుగా బస్వాపూర్ గ్రామానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.58.50లక్షలతో సుమారు 5 కిలోమీటర్ల రహదారిని నిర్మించారు. అయితే ఎత్తైన ప్రదేశాల నుంచి వర్షం నీరు రహదారిపై ప్రవహిస్తూ రహదారి అంచులు కోతకు గురై పెద్దపెద్ద గుంతలుగా మారాయి. ఈ రోడ్డు గుండా భువనగిరి నుంచి హుస్నేనాబాద్ మీదుగా బస్వాపూర్, ముత్తిరెడ్డిగూడెం, దాతరుపల్లి, రాళ్ల జనగాం, మల్లాపూర్ గ్రామాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తారు. కాగా రాత్రి వేళల్లో ఆ రహదారి గుండా ప్రయాణిస్తున్న వాహనాదారులు ఎదురుగా వస్తున్న వాహనాలతో పక్కకు వెళ్తుండడంతో వాహనదారులు కిందపడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. అదే విధంగా భువనగిరి నుంచి బస్వాపూర్‌కు ప్రయాణికులతో వెళ్తున్న ఆటో ఈ ప్రాంతంలో బోల్తా పడడంతో నలుగురు వ్యక్తులు కూడా ఇటీవల ప్రమాదాల బారిన పడ్డారు. ఈ విషయమై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టి ప్రాణాలను రక్షించాలని కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



16 ఏళ్ల క్రితం నిర్మించిన రహదారి వెంట మట్టి కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయి. దీంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమై పంచా యతీ రాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి. లేనట్లయితే 4 గ్రామాల ప్రజలతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ప్రభుత్వ తీరును ఎండగడుతాం.

-కస్తూరి పాండు , మదర్ డెయిరీ డైరెక్టర్, బస్వాపూర్

ప్రతిపాదనలు పంపాం

వరదలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు నివేదించాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే మరమ్మతు చేపడుతాం.

-శ్యాంసుందర్‌రెడ్డి, పంచాయతీరాజ్, ఏఈ, భువనగిరి

తెలుగు వారికి క్రీడలపై మక్కువ ఎక్కువ

● కలెక్టర్ ఇలా త్రిపాఠి ● సాగర్‌లో బీసీ గురుకులాల జిల్లాస్థాయి క్రీడలు ప్రారంభం



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

నాగార్జునసాగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలుగు వారికి క్రీడలపై మక్కువ ఎక్కువ అని నల్లగొండ కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల మైదానంలో మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజులపాటు జరిగే బీసీ గురుకులాల అండర్-14, 19 క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు క్రీడలపై ఇష్టం ఎక్కువ ఉంటుందన్నారు. ఇందుకు ఉదాహరణ అజారుద్దీన్, మహ్మద్ షమీ, వీవీఎస్ లక్ష్మణ్‌లు క్రికెట్‌లో రాణించడమేనన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఉన్న బాలికల గురుకులాలను మాత్రమే సందర్శించానని, ఇకనుంచి బాలుర గురుకులాలను కూడా సందర్శించి, అక్కడి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణ శాఖ పీడీ రాజశేఖర్, బీసీ గురుకులాల ఆర్‌సీవో స్వప్న, పెద్దవూర ఎంఈవో తరిరాములు, డీటీ శ్రీదేవి, నందికొండ మునిసిపల్ కమిషనర్ వేణు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, సాగర్ బీసీ గురుకుల ప్రిన్సిపల్ రవికుమార్, తుమ్మడం బీసీ బాలికల గురుకుల ప్రిన్సిపల్ భవాని, సాగర్ ఎస్‌ఐ ముత్తయ్య, పీఈటీలు నరసింహ, జానకిరాములు, జిల్లాలో ఉన్న 14 బీసీ గురుకుల పాఠశాలలు, 16 బీసీ గురుకుల కళాశాలల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా మాస కల్యాణం

నార్కట్‌పల్లి, నవంబరు 11, (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారి మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చక స్వాములు కారంపూడి కృష్ణమాచార్యులు, వేణాచార్యులు ఈ కల్యాణోత్సవాన్ని పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపించారు. దోసపాటి రఘు దంపతులు కల్యాణ వేదికపై కూర్చున్నారు. ఈ వేడుకలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్, ఐతరాజు రమేశ్ పాల్గొన్నారు.

కవి అందెశ్రీ మృతి బాధాకరం

నల్లగొండ కల్చరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): వాగ్గేయకారుడు అందెశ్రీ ఆకస్మిక మృతి బాధాకరమని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ తాలూకా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుజవెల్లి సత్యం, యాదవాసుదేవ్ అన్నారు. పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. తొలి, మలి ఉద్యమంలో అందెశ్రీ రాసిన పాటలు ప్రజలను చైతన్య పరిచాయన్నారు. సమావేశంలో సంఘం నాయకులు కత్తుల శంకర్, రమేష్, యాదగిరి, అలీ, పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం


తిప్పర్తిలో మాట్లాడుతున్న నల్లగొండ మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్

చిట్యాల, నవంబరు11, (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగు లాభదాయకమని చిట్యాల పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్ తెలిపారు. మంగళవారం చిట్యాలలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు, నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును అన్ని విధాలా ప్రోత్సహిస్తోందన్నారు. సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్‌పామ్ సాగు ఆధునిక పద్ధతులతో చేస్తే మంచి దిగుబడి రావడమే కాకుండా, దీర్ఘకాలిక ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, డైరెక్టర్లు జగిని బిక్షంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి: ఆయిల్‌పామ్ సాగు రైతులకు ఎంతో ఉపయోగకరమని నల్లగొండ మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. మంగళవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించి రైతు అవగాహన సదస్సులో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. రైతులు లాభదాకరమైన పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. ఆయిల్‌పామ్ తోటల పెంపకంతో రైతులకు మంచి ఫలితాలు ఉన్నాయన్నారు. సాగు చేసే రైతులకు మొక్కకు రూ.20 చొప్పున అందించడంతో పాటు ఎకరాకు సాగు నిమిత్తం ఒక సంవత్సరానికి రూ.4200ల చొప్పున 4 సంవత్సరాలు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతుల ఖాతాలోకి నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏవో సన్నిరాజు, హెచ్ఈవో కృష్ణ ఉన్నారు.

నార్కట్‌పల్లి: సంప్రదాయ పంటల సాగు కంటే ఉద్యానవన పంటల్లో ఒకటైన ఆయిల్ ఫాం సాగు రైతులకు ఎంతో లాభదాయకమని ఉద్యానవన శాఖాధికారి శ్వేత అన్నారు. రైతుకు పెట్టుబడి లేని వ్యయప్రయాసలు తక్కువగా ఉండే ఈ పంటల సాగుకు రైతులు ఆసక్తి చూపాలని ఆమె సూచించారు. మంగళవారం నార్కట్‌పల్లి రైతువేదికలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫాం సాగుపై రైతుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆయిల్ ఫాం సాగుచేసే రైతులకు ప్రభుత్వం కూడా ఎంతో ప్రోత్సాహాలను ఇస్తుందని మొత్తం పెట్టుబడిలో కేవలం 10 శాతం మాత్రమే రైతుపై భారం పడుతుందన్నారు. ఈ సదస్సులో పీఏసీఎస్ చైర్మన్ కసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రమేశ్, ఏవో గౌతమ్, సీఈవో రవీందర్, ఏఈవోలు పాల్గొన్నారు.

కేతేపల్లి: రైతులకు ఎలాంటి బాదరబందీ లేని లాభదాయకమైన సాగుగా ఆయిల్ ఫామ్ పంట ఉంటుందని నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజులమాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రం కేతేపల్లిలోని పీఏసీఎస్ ఆధ్వర్యాన మంగళవారం స్థానిక రైతువేదికలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్ పర్సన్ మంజుల మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరివిగా పోత్సాహకాలు అందిస్తున్న ఏకైక పంట ఆయిల్ ఫామ్ మాత్రమేనన్నారు. సదస్సులో పీఏసీఎస్ చైర్మన్ బోళ్ళ వెంకటరెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.పురుషోత్తం, పతంజలి కంపెనీ ప్లాంటేషన్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, పతంజలి కంపెనీ ఫీల్డు ఆఫీసర్ టి.రామకృష్ణ, ఏఈవో జి.బాలరాజు, మాజీ ఎంపీపీ పి.శేఖర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎం.వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

మునుగోడు: రైతులు ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారి (హెచ్‌వో) విద్యాసాగర్ అన్నారు. మునుగోడులో ఉద్యాన శాఖ, పీఏసీఎస్ సంయుక్తంగా మంగళవారం ఆయిల్ పామ్ పంట సాగు- ఉపయోగాలు అనే అంశంపై సదస్సు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. రూ. 200లు విలువగల ఆయిల్ పామ్ మొక్కను రాయితీపై రైతుకు రూ. 20లకే ఇవ్వనుందన్నారు. కార్యక్రమంలో ఎంఏవో పద్మజ, పీఏసీఎస్ డైరెక్టర్ దుబ్బ గోపాల్,సీఈవో సుఖేందర్‌గౌడ్, ఏఈవో మౌనిక పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి

శాలిగౌరారం: ఆయిల్ పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని శాలిగౌరారం సింగిల్ విండో చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై శాలిగౌరారంలో రైతులకు అవగాన సదస్సు నిర్వహించారు. ఆయిల్ ఫామ్ ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చునని వరి కంటే ఎక్కువ లాభం పొంద వచ్చు అన్నారు. దీని మధ్యలో అంతరపంటగా వేసుకోవచ్చునని, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం ఉంటుందన్నారు. నాలుగు సంవత్సరాలకు పంట వస్తుందని, కూరగాయలు సాగు కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఎకరానికి 12 టన్నుల దిగుబడి వస్తుందని, టన్ను ధరల రూ.19వేల600 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో నిమ్మల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుతాటి సోమయ్య, తాందారి సత్తయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డీటీసీ శ్రీవాణి

నల్లగొండ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని డీటీసీ శ్రీవాణి సూచించారు. జిల్లా రవాణా కార్యాలయంలో జిల్లా టీబీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీసీ మాట్లాడుతూ విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం ఇలాంటి హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. టీబీ యూనిట్ ఆధ్వర్యంలో ఎక్స్‌రేతో పాటు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీవో లావణ్య, ఇన్‌స్పెక్టర్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపడిపూజ

నార్కట్‌పల్లి, నవంబరు 11,(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సిద్ది రామలింగేశ్వరాలయంలో 3వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. శివ గురుస్వామి కట్టంగూరి వెంకన్న, ఆలయ అర్చకుడు పుట్టపాక మురళీధర్‌రావు ఆధ్వర్యంలో శివలింగానికి శివస్వాములు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. బిల్వార్చనం, అష్టోత్తరంతో పాటు ద్వాదశ జ్యోతిర్లింగాలకు పడి పూజ నిర్వహించారు. అనంతరం మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో శివస్వాములు ఉంద్రాతి ముత్యాల బిక్షం, సిరిగొండ బిక్షం, గద్దపాటి పాపయ్య, శారత అనిత, ఉంద్రాతి కృష్ణయ్య, రమేశ్, సుల్తాన్ అనంత్, శ్రవణ్‌కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

బస్సుజాతాను విజయవంతం చేయాలి

మర్రిగూడ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సీపీఐ 100 సంవత్సరాల ముగింపు సందర్భంగా నిర్వహించే బస్సు జాతను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈదుల భిక్షంరెడ్డి పిలుపునిచ్చారు. మర్రిగూడలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 26న ఖమ్మంలో పార్టీ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సభ విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సు జాతాలను నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్, జక్కుల అంజయ్య, ఎరుకల యాదయ్య, అయితగోని వెంకటయ్య, వేముల సత్తయ్య, జిల్లా బాలకృష్ణ, కలెట్ల లింగయ్య, శిరీష, వాడ నరసింహ, అల్వాల నరసింహ, కృష్ణయ్య పాల్గొన్నారు.

పోరాటాల ఖిల్లా నల్లగొండ

నల్లగొండ రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఖిల్లాగా పేరుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి అనంతరెడ్డి అన్నారు. ఈ నెల 15న నిర్వహించే ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాన్ని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొం దిస్తామన్నారు. సంఘం బలోపేతానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సమావేశంలో నాయకులు మేక రాంరెడ్డి, కోడి సోమన్న, బాలేం యాదయ్య, వల్లూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల అమలులో తాత్సారం


అభివాదం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తూ బీసీలను మోసం చేస్తున్నాయని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ చక్రహరి రామరాజు విమర్శించారు. జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా నూతన చైర్మన్‌గా చక్రహరి రామరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 42శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం శీతకాల సమావేశంలో ఈ బిల్లు ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్‌లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పిల్లి రామరాజు, తండు సైదులుగౌడ్, సింగం రాంమోహన్, కేశబోయిన శంకర్, కంది సూర్యనారాయణ, కాసోజు విశ్వనాథం, నకిరేకంటి కాశయ్య, నేలపట్ల సత్యనారాయణ, నల్ల సోమ మల్లన్న, జిల్లా ఆదినారాయణ, వాడపల్లి సాయిబాబా పాల్గొన్నారు.

ఆర్చీ నిర్మాణానికి సహకరించాలి


ఆర్చీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని గడియారం సెంటర్‌లో రామాలయం ఆర్చీ నిర్మాణానికి కుల, మతాలకు అతీతంగా సహకరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గడియారం సెంటర్‌లో రాముల వారి ఆర్చీ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. గడియారం సెంటర్ చౌరస్తా నుంచి రామగిరి రామాలయం వెళ్లే మార్గమైనందున ఇక్కడ ఆర్చీ నిర్మాణాన్ని చేపడుతున్నందున సహకరించాలన్నారు. ఆర్చీ నిర్మాణం ప్రజలందరి బాధ్యత అని అన్నారు.

నేలవాలిన ఆశలు

(5వ పేజీ తరువాయి)

మిల్లు సామర్థ్యం అనుసరించి రోజుకు 50-100 ట్రాక్టర్ల ధాన్యం కొనుగోలు చేస్తుంది. అన్ని మిల్లులకు కలిపి రోజుకు ఐదువేల నుంచి పది వేల వరకు ట్రాక్టర్ల ధాన్యం అవసరం ఉంటుంది. గతంలో అంతకు మించిన ధాన్యం వచ్చేది. ప్రస్తుతం అంతా కలిపి 3వేల నుంచి 4వేల ట్రాక్టర్ల ధాన్యం రాకపోవడతో మిల్లర్లు రహదారులపై నిలబడి వాహనాలు నిలిపి ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. ధాన్యానికి మద్దతు ధర రూ.2,389కు కొనుగోలు చేస్తున్నారంటే ధాన్యంరాక ఎంత తగ్గిందో అర్థమవుతుంది. అయినా రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు. ఎకరం సాగుకు పెట్టుబడి రూ.35 వేల నుంచి రూ.40వేలు, కోత ఖర్చులు (3-4గంటల సమయం) రూ.10,500 నుంచి రూ.14వేలు మొత్తం ఇక మిగిలేది ఏమి ఉండదని, ఈ వానాకాలం కన్నీళ్లే మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధిక ధరకు ఇసుక విక్రయిస్తే కఠిన చర్యలు


ట్రాక్టర్ డ్రైవర్లకు సూచనలు చేస్తున్న మైన్స్, పోలీస్ అధికారులు

నల్లగొండ క్రైం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఇసుకను బ్లాక్ చేయడంతో పాటు నిర్మాణదారులకు ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని మైన్స్ ఏడీ జాకబ్‌తో పాటు వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య హెచ్చరించారు. మంగళవారం దేవరకొండ రోడ్డులో ఇసుక ట్రాక్టర్ల వద్ద అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుక్ చేసుకున్న ధరకు మాత్రమే సరఫరా చేయాలని, అధిక డబ్బులు వసూలు చేస్తే కేసులను నమోదు చేస్తామన్నారు. దూరం నుంచి తీసుకవస్తామని వినియోగదారులకు మాటలు చెప్పి అధికంగా వసూలు చేస్తున్నారని తెలిసిందన్నారు. ఇలాంటి దందాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న లింగస్వామి

మర్రిగూడ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన, విద్యా విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. విద్య, వైద్యం, యువజన రంగాలకు రానున్న బడ్జెట్లో తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో అన్ని గ్రామ, మండలాల్లో గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీలు, సభలు నిర్వహిస్తామన్నారు. యువతను మంచి మార్గంలో నడిచే విధంగా చెడు మార్గంలో ప్రయాణించకుండా దిశా నిర్దేశం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జంగిలి లింగయ్య, మెరుగు నాగరాజు, డేరంగుల విష్ణు, డేరంగుల మహేష్, విగ్నేష్, ఏ.రాకేష్, మహేందర్, గిరిధర్, ఏరుకొండ రాఘవేందర్ పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్ల సాధనకు ఉద్యమం


ప్రసన్నకుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల సాధనకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీసి జేసీ జిల్లా చైర్మన్ మునాస ప్రసన్నకుమార్ అన్నారు. జిల్లా బీసీ జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన ఆయనను బెస్త సేవా సంఘం, జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కుల సంఘాలు, బీసీ సంఘాలను కలుపుకొని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం నాయకులు వడ్డెబోయిన ఆంజనేయులు, వెంకట రామకృష్ణ, అంబటి శివకుమార్, రాజశేఖర్ సింగం, వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, గుండు అంజయ్య, నరేష్, పిల్లి శ్రీనివాసులు, కందరబోయిన నాగయ్య, కందరబోయిన శ్రీనివాస్, కొండల్, మంగలిపల్లి కిషన్, గుండు అంజయ్య, మంగళపల్లి ముత్తయ్య, అంబటి అశోక, సైదులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు

కనగల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పురస్కరించుకుని మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ముఖ్య అర్చకులు మల్లాచారి, శ్రవణ్‌చార్యుల ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. చీరసారె, ఒడి బియ్యం సమర్పించారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

మర్రిగూడ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దామెర భీమనపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై .మంజులత, కొండ శ్రీనివాస్, సభావాత్ వెంకట్ కుమార్, మీనా పాల్గొన్నారు.

ఘనంగా రుద్రాభిషేకాలు

నల్లగొండ కల్చరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తులసీనగర్‌లోగల శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయంలో శివుని జన్మ నక్షత్రం సందర్భంగా శివలింగానికి మంగళవారం ఉదయం నుంచి రుద్రాభిషేకాలు, అన్నాభిషేకం వంటి పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో కళాశిక కుశలయ్య, అర్చక స్వాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

‘చేనేత’కు దిక్కేదీ?

(5వ పేజీ తరువాయి)

మంత్రి జీవన్‌జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్షాబీమా యోజనా ఉన్నా అవి వాటితో ఆశించిన స్థాయిలో లబ్ధిచేకూరడం లేదు. సహకార, సహకారేతర రంగాల్లోని ప్రతి ఒక్కరికీ బీమా వర్తింపజేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన చేనేత అభయ హస్తం అందేలా చూడాలని కార్మికులు కోరుతున్నారు.

సహకార సంఘాల పదవీకాలం ముగిసి నాలుగేళ్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేనేత సహకార, పవర్‌లూమ్‌లకు మొత్తం 84 సహకార సంఘాలు ఉన్నాయి. అందులో 25,900 మంది కార్మికులు సభ్యులుగా ఉన్నారు. జిల్లాలో మొత్తం 44 చేనేత సహకార సంఘాలు, 7 పవర్‌లూమ్ సంఘాలు ఉన్నాయి. అందులో మొత్తం 18,852 మంది కార్మికులు ఉన్నారు. మగ్గం నేసే కార్మికులు 6,294 మంది ఉండగా, చేనేత అనుబంధ రంగంలో పనిచేస్తున్నవారు మరో 12,600 మంది ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 25 చేనేత సహకార సంఘాలు, ఐదు పవర్‌లూం సంఘాలు ఉన్నాయి. అందులో సుమారు 6,580 మంది కార్మికులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం మూడు చేనేత సహకార సంఘాలున్నాయి. అందులో 320 మంది కార్మికులు పనిచేస్తున్నారు. మగ్గం నేసే కార్మికులు 110 మంది ఉండగా, అనుబంధరంగంలోని కార్మికులు 210 మంది ఉన్నారు. ఈ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా వాయిదా వేస్తూ వస్తోంది. 2018లో ఎన్నికల నిర్వహణ కోసం సంఘాల్లో సభ్యత్వం కలిగిన వారందరికీ పాస్‌బుక్‌లు ఇచ్చి వాటి ఆధారంగా, ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను సైతం తయారు చేసింది. అయితే నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయలేదు. 2013 ఫిబ్రవరి 12న ప్రభుత్వం చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించి పర్సన్ ఇన్‌చార్జీలను నియమించింది. వారి గడువు కూడా 2018 ఫిబ్రవరి 12 నాటికీ ముగిసింది. ఇప్పటికీ గడువు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ఎలాంటి ఆదేశాలు రాలేదని అధికారులు పేర్కొంటున్నారు.

20న సంఘటిత పోరు

చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలని, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న హైదరాబాద్‌లోని చేనేత కమిషనర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించేందుకు చేనేత అఖిలపక్షం నాయకులు, సంఘాలు సిద్ధమవుతున్నాయి.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలి


బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో అస్ర అంజుమ్

కట్టంగూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు నకిరేకల్ సీడీపీవో అస్ర అంజుమ్ అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, బాలికల అక్రమ రవాణాపై మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. బాల్య వివాహాలు నేరమని, 18 ఏళ్లలోపు బాలికల వివాహం చట్ట విరుద్ధమన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్యతో పాటు భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బూర్గు శారదాదేవి, పాఠశాల ఎస్‌వో నీలాంబరి ఉన్నారు.

కనగల్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీడీపీవో నోముల నిర్మల అన్నారు. మండలంలోని దర్వేశిపురం అంగన్‌వాడీ సెంటర్-2, స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సదస్సును నిర్వహించారు. బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై వివరించారు. పిల్లల దత్తత చట్టప్రకారమే జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పద్మ, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవం



మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్

నల్లగొండ టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంకు 107వ వార్షికోత్సవాన్ని మంగళవారం ప్రకాశంబజార్ బ్రాంచ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులతో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొందరు కస్టమర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వి. చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ సాయికుమార్, సాయికార్తిక్‌రెడ్డి, కుమార్, హేమ, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

పరిమితికి మించి అనుమతించొద్దు


నల్లగొండ టౌన్, నవంబరు 11, (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ అద్దె బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులు అనుమతించొద్దని హైర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎండీ. జలీల్ డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నల్లగొండ రీజియన్ పరిధిలోని నడుస్తున్న అద్దె బస్సులో కెపాసిటీకి మించి ప్రయాణికులు ప్రయాణిస్తున్నారన్నారు. దీని వల్ల ఫుట్‌బోర్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ విషయం కండక్టర్‌కు తెలిసి ఉండి కూడా పరిమితికి మించి అనుమతించడం వల్ల డ్రైవర్లు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రమాదం జరిగే అవకాశం ఉందని, డ్రైవర్లు అభ్యంతరం చెబితే ఆ డ్రైవర్లను వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, కార్యదర్శి మాధవరెడ్డి, హరి ప్రసాద్, నాగయ్య, జహీర్ హేస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

నకిరేకల్, నవంబరు 11,(ఆంధ్రజ్యోతి): బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 31 మొబైల్ ఫోన్లను నకిరేకల్ పోలీసులు మంగళవారం అందజేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కె. శివరాంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2023లో ప్రారంభించిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు అనేక మంది బాధితులు తమ ఫోన్లు తిరిగి పొందినట్లు వివరించారు. ఫోన్ పోయిన వెంటనే సిమ్ బ్లాక్ చేయడం, బ్లాక్ ఖాతాలను రక్షించుకోవడం అవసరమన్నారు. గుర్తుతెలియని లింకులు, ఏపీకే ఫైల్స్, ఓటీపీ లేదా బ్యాంక్ వివరాలకు సంబంధించిన కాల్స్‌కు స్పందించొద్దన్నారు. సెల్‌ఫోన్ రికవరీలో కీలకపాత్ర పోషించిన కానిస్టేబుల్ వై. వెంకటేశ్వర్లును డీఎస్పీ అభినందించారు. తమ ఫోన్లు తిరిగి అందుకున్న బాధితులు డీఎస్పీ కె. శివరాంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, ఎస్సైలు వీరబాబు, కృష్ణాచారి, పోలీస్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకం పెంచాలి

చిట్యాల: ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకం పెరిగేలా ప్రవర్తించాలనీ నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి కోరారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం డీఎస్పీ చిట్యాల పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, పోలీసు సిబ్బందికి ఇచ్చిన కిట్లను పరిశీలించారు. క్రైమ్‌రేట్‌ను తగ్గించాలని, శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ కె. నాగరాజు, ఎస్ఐ ఎం. రవికుమార్, ఏఎస్ఐ వెంకన్న పాల్గొన్నారు.



గరిష్టం 29.5
కనిష్టం 19.4

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588.50 (307.5790)	10,461	51,517
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.60 (4.36)	2,156.06	2,464.91
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.587 (43.5968)	35,233	65,064

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240



ధాన్యం వాహనాలు లేని మిర్యాల గూడలోని ఓ రైస్‌మిల్లు

నేలవాలిన ఆశలు

వానాకాలం వరికోతల మొదలు.. రేయింబవళ్లు యంత్రాల రొదలు.., రహదారులపై ధాన్యం వాహనాల పరుగులు.. మిల్లుల వద్ద బారులు.. మద్దతు ధర కోసం నిరసనలు.. అధికార యంత్రాంగం పరుగులు.. కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అంతా హడావుడే.. ధాన్యం చేతికొచ్చే సమయంలో రైతుల మోములో ఆనందం.. అంతా పండగ సందడి.. ఇదీ ఒకప్పటి సాగర్ ఆయకట్టు చిత్రం.. ప్రస్తుతం సీన్ మారిపోయింది.. వరుస ప్రకృతి వైపరీత్యాలతో పంట దెబ్బతినడంతో అన్నదాతల ఆశలు గల్లంతయ్యాయి.

- (ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ వ్యవసాయం)

» ప్రతికూల వాతావరణంతో వరి కోతలపై ప్రభావం

నాగార్జునసాగర్ ఆయకట్టులో వరి నేల వాలిపోవడంతో కోతలు నత్తనడక సాగుతున్నాయి. ఎకరం పొలం కోయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడుతుంది. రైతులు పొద్దస్తమానం యంత్రాలకోసం పరుగులు పెట్టాల్సిన పరిస్థితి. 15రోజుల క్రితం మొదలైన కోతలు నేటికి 30 శాతం పూర్తికాలేదు. పంట దెబ్బతినడంతో గింజలు మొలకెత్తడంతోపాటు బూజు వస్తుండంతో రైతులు వీలైనంత త్వరగా పంట కోతలకు పూర్తి చేయడానికి చెమటోడ్చుతున్నారు. అయినా జాప్యమవుతుండడంతో రైతులు నైరాశ్యంలో మునిగిపోతున్నారు. ఇలా అయితే ఇంకా నెల రోజుల వరకు పంట కోతలు నడిచే అవకాశం ఉందని, దీంతో ధాన్యం పనికి రాకుండా పోతుందని రైతులు చెబుతున్నారు.

సగం దిగుబడే..

సాధారణంగా సన్న రకాలు ఎకరానికి 50 బస్తాల ధాన్యం వస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుంది. ప్రస్తుతం పంట స్థితిని అనుసరించి 15 నుంచి 30 బస్తాలు దాటడంలేదని రైతులు పేర్కొంటున్నారు. పండించిన పంటలో సగం మాత్రమే ధాన్యం దిగుబడి వస్తోంది. ఏటా ఈ నెలలో మిర్యాలగూడ డివిజన్‌లో పార్ బాయిల్డ్ వద్ద ధాన్యం ట్రాక్టర్లు బారులు తీరి ఉండేవి. అధికంగా ధాన్యం వస్తే మిల్లర్లు మద్దతు ధర కంటే తక్కువగా కొనుగోలు చేసేవారు. రైతులు నిరసనలకు దిగడంతో మిర్యాలగూడ వెళ్లే అన్ని రహదారుల దిగ్బంధం అయింది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఏ మిల్లు వద్ద ధాన్యం వాహనాలు బారులు కనిపించడంలేదు. మిర్యాలగూడ ప్రాంతంలో సుమారు వంద వరకు రైస్ మిల్లులు ఉన్నాయి. ఒక్కో...

- మిగతా 8వ పేజీలో...

వరి కోత.. రైతులకు మోత

కనగల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): దుక్కి దున్నటం మొదలు పంట కోసేవరకూ ఈ సీజన్‌లో రైతులకు అడుగడుగునా కష్టాలు తప్పడంలేదు. ఇటీవల వరుసగా కురిసిన వర్షాలకు వరిచేను నేల వాలిపోగా, సగం గింజలు పొలంలోనే రాలిపోయాయి. మిగిలిన పంటను దక్కించుకునేందుకు రైతులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీకావు. నేలవాలిన బురద పొలంలో వరిని కోసేందుకు రైతులు చైన్ హార్వెస్టర్ యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో సదరు యంత్రాలకు డిమాండ్ బాగా పెరిగింది. గంటకు రూ.3 వేల నుంచి రూ.3,500కు అద్దెను పెంచి వసూళ్ల చేస్తున్నారు. సాధారణంగా హార్వెస్టర్ యంత్రాలు ఎకరం పంటను కోసేందుకు గంట సమయం తీసుకుంటే నేటి ప్రతికూల పరిస్థితిలో అదే ఎకరం పంటను కోసేందుకు రెండు గంటలకుపైగా సమయం పడుతుంది. దీంతో



నేలవాలిన వరిని కోస్తున్న హార్వెస్టర్ యంత్రం

రైతులకు మిషన్ కిరాయి డబ్బులు తడిసి మోపెడవుతున్నాయి. పెట్టుబడి ఖర్చులన్నీ తీస్తే రైతులకు మిగిలేది శూన్యమేనని వాపోతున్నారు. మండలవ్యాప్తంగా వానాకాలంలో 32వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టినట్టు ఏవో అమరేందర్‌గౌడ్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలు రైతులను దెబ్బతీశయని పేర్కొన్నారు. 60శాతం వరికోతలు ముగిసాయని తెలిపారు.

రంగుమారినా కొనాల్సిందే!



» ఆదేశాలు జారీచేసిన ప్రభుత్వం
» పాటించని మిల్లర్లపై చర్యలు
» గ్రేడ్-ఏ రకంపైనే ఆసక్తి

(ఆంధ్రజ్యోతి,యాదాద్రి)

వరి కోతలు పూర్తయి పంట చేతికొచ్చే దశలో కురిసిన భారీవర్షాలతో జిల్లాలోని పలు మండలాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలు, మార్కెట్‌యార్డులు, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడవడంతో పాటు కోతకు సిద్ధంగా ఉన్న పొలాలో పంట నేలవాలింది. దీంతో ధాన్యం రంగు మారింది. ధాన్యానికి మొలకలు రాకపోయినా రంగుమారిందనే కారణంతో దిగుమతి చేసుకునేందుకు మిల్లర్లు ఆసక్తి చూపడంలేదు. గ్రేడ్-1 ధాన్యాన్ని మాత్రమే దిగుమతి చేసుకుంటున్నారు. అయితే రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. యాదాద్రి జిల్లాలో మొత్తం 50 రైస్ మిల్లులు ఉన్నాయి. కొంతమంది మిల్లర్లు ధాన్యం నాణ్యతగా లేదని, నూకలు అధికంగా వస్తాయనే కారణంతో కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు అంగీకరించడంలేదనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, ఇతర అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రంగుమారిన ధాన్యాన్ని కూడా దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైతే అంగీకరించడంలేదో ఆ మిల్లర్ల వివరాలు పంపితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

ముమ్మరంగా క్షేత్రస్థాయి తనిఖీలు

మూసీ పరివాహక ప్రాంతంలో వరి నూర్పిడి పనులు పూర్తయి ధాన్యం కాంటా వేసేందుకు సిద్ధంగా ఉంది. ఒక్కో రైతు కనీసంగా 15 రోజులుగా కల్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టి విక్రయించేందుకు సిద్ధం చేశారు. ధాన్యంలో తేమ 13 నుంచి 16 శాతం వరకు ఉన్నా, మిల్లర్లు దిగుమతి చేసుకోవడంలేదని జిల్లా అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలుచేసి, మిల్లులకు తరలించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. డీఆర్డీఏ, మెప్మా, సహకార, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీచేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టే యంత్రాలతో పాటు ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచారు.



అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. దేశ తొలి విద్యా మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఐఐటీ వంటి అత్యున్నత విద్యా సంస్థలు ఆయన హయాంలోనే ఏర్పాటయ్యాయన్నారు. ఆయనకు అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియా, బెంగాలీ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి : వానాకాలం ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఈ నెలతోపాటు డిసెంబరు మొదటి వారం వరకు కొనుగోలు కేంద్రాలకు పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున దీన్ని దృష్టిలో ఉంచుకొని పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, స్థలం, హమాలీల సాకు చూపవద్దని, తాలు, తరుగు పేరుతో కోతలు విధించకూడదన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నారాయణ్ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి విజయేందర్‌రెడ్డి, డీఎస్‌వో వెంకటేష్, డీఎం గోపికృష్ణ, డీసీవో పత్యానాయక్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, జేడీఏ శ్రవణ్, డీఈవో భిక్షపతి, డాక్టర్ ఎం.ఎ.ఖాన్, సయ్యద్ హసన్, ఎండీ.సలీం, ఎం.ఎ.రఫీ, ఉమర్ షరీఫ్, సయ్యద్ జాఫర్, బాబా జియాఉద్దీన్, మసిఉద్దీన్, అహ్మద్ ఖలీమ్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లలో వేగం పెంచాలి

(ఆంధ్రజ్యోతి, పెద్దవూర): ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీచేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట డీసీవో పత్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.ఎ.రాజ్‌కుమార్, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, డీటీ శ్రీదేవి, ఆర్‌ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



చిట్యాలలో రైస్‌మిల్లు నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

చిట్యాల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రైస్‌మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. చిట్యాలలోని శ్రీవెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్‌లో ధాన్యం దిగుమతి జాప్యమైతోందని వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఆర్డీవో అశోక్‌రెడ్డితో కలిసి మిల్లును తనిఖీ చేశారు. లారీ, రైస్‌మిల్లు యజమానులతో మాట్లాడారు. ఏ రోజు వచ్చిన లారీలను ఆ రోజునే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసి కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి భూభారతి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ విజయ, పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

‘చేనేత’కు దిక్కేదీ?

» ప్రచారానికే పరిమితమైన ప్రభుత్వ ప్రకటనలు
» నూలుపై అందని 50శాతం సబ్సిడీ
» ఏళ్లు గడుస్తున్నా చేనేత సంఘాలకు ఎన్నికలు లేవు
» 20న కమిషనర్ కార్యాలయం ముట్టడికి చేనేత సంఘాల పిలుపు

భూదాన్‌పోచంపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి పలు పథకాలను ప్రకటిస్తున్నా అధికారుల మధ్య సమన్వయం కొరవడి క్షేత్రస్థాయిలో అవి కార్మికుల దరి చేరడం లేదు. గత ప్రభుత్వ హయాంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదు. టెస్కో ద్వారా కొనుగోళ్లు లేవు. ప్రైవేట్ రంగంలో వస్త్ర నిల్వలు పేరుకుపోవడంతో చేనేతరంగం అతలాకుతలమైంది. పేటెంట్ హక్కులను పరిరక్షించడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయి. డిజైన్ల చౌర్యానికి పాల్పడుతూ బడా మిల్లులు కాపీ కొట్టడంతో చేనేత వస్త్రాలకు డిమాండ్ పడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినా అవి అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల



20న చేనేత, జౌళిశాఖ కార్యాలయం ముట్టడికి చేనేత సంఘాలు పిలుపునిచ్చాయి.

అందని నూలు సబ్సిడీ

కేంద్ర ప్రభుత్వం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌డీసీ) ద్వారా నూలుపై 10శాతం సబ్సిడీ ఇస్తోంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా నూలు, ముడి సరుకులపై 40శాతం రాయితీ ఇస్తూ, నూలుపై 50శాతం సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించినా, అమలు నిబంధనలు కార్మికులకు శాపంగా మారాయి. కార్మికుడు కొనుగోలు చేసిన నూలుపై సబ్సిడీ డబ్బు ఖాతాలో జమ కావాలంటే కనీసం రెండు నుంచి మూడు నెలల సమయంపడుతోంది. దీంతో నానాటికీ పెరిగిపోతున్న నూలు ధరలకు మగ్గం నేసేందుకే కార్మికులు జంకుతున్నారు. నేరుగా ఖాతాల్లోకి సబ్సిడీ జమచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇక్కత్‌కు ప్రింటెడ్ దెబ్బ

చేనేత కార్మికుడి శ్రమ, కళ, నైపుణ్యతకు ప్రతిరూపం పోచంపల్లి పట్టు చీర. నాణ్యతను బట్టి రూ.6 వేల నుంచి రూ.20వేల వరకు పలికే ఇక్కత్ పట్టు చీర ప్రమాదంలో పడింది. పేటెంట్ హక్కు కలిగిన చేనేత డిజైన్లను కొన్ని కంపెనీలు కాపీకొట్టి ప్రింటెడ్ సిల్క్ చీరలను తయారు చేసి, తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఉన్నా ఉపయోగం ఉండటంలేదు. దీంతో చేనేత కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడే పరిస్థితి నెలకొంది. జీఐ (భౌగోళిక సూచిక) కలిగి ఉన్న పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాలతోపాటు 11 రకాల రిజర్వేషన్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిరక్షించాల్సిన అవసరం ఉందని చేనేత సంఘాల నేతలు కోరుతున్నారు. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేనేత సంఘాల నేతలు కలిసి విన్నవించారు.

ఆశించిన స్థాయిలో చేకూరని లబ్ధి

చేనేత కార్మికుడు మృతిచెందితే ‘బున్‌కర్ యోజన’ కింద ఆర్థికసాయం లభించేది. కొన్నిసార్లు ఆపద్బంధు కింద ఆర్థికసాయం చేసేవారు. వీటితోపాటు ప్రధాన..

- మిగతా 8వ పేజీలో...

ఉమ్మడి జిల్లాలో చేనేత కార్మికులు ఇలా..	
జియోట్యాగింగ్ మగ్గాల సంఖ్య	:7,920
అనుబంధ కార్మికుల సంఖ్య	:15,935
ఒక్కో మగ్గంపై ముగ్గురు చొప్పున మొత్తం కార్మికులు	:23,260
సహకార రంగంలోని కార్మికులు	:13,500
సహకారేతర రంగంలోని కార్మికులు	:12,000
మొత్తం చేనేత కార్మికులు	:1,50,000

కృష్ణమ్మ ఉన్నా సాగునీరేదీ?

● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



దేవరకొండ మండలం కొమ్మేపల్లిలోని గురుకుల పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

7

నీటి లెక్కలు ఆన్‌లైన్‌లో

» మునిసిపాలిటీలో పన్ను మదింపునకు వినియోగం
» వివరాలు సేకరిస్తున్న అధికారులు

7

రేపటి నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

● ఉమ్మడి జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలు

6

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



నిరాహార దీక్షలో మాట్లాడుతున్న అరుణ

నల్లగొండ టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ (టాప్రా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లింగ అరుణ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఒక్క రోజు నిరాహారదీక్షలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వానికి పెన్షనర్‌లు పలు సమస్యలపై ప్రాతినిధ్యం చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని కోరినా ఇవ్వడం లేదన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్‌చంద్ర మాట్లాడుతూ, పెన్షనర్లకు ప్రభుత్వం హామీ ఇచ్చిన ఈహెచ్‌ఎస్ స్కీం అమలు చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, నాయకులు కుకుడాల గోవర్ధన్, ఎండీ.అబ్దుల్‌ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

గీత వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ (కలెక్టరేట్), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కల్లుగీత వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బు వీరాస్వామి, జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. చెట్లపై నుంచి పడి మృతిచెందిన గీత కార్మికుడికి చెందిన కుటుంబాలకు రూ.13కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. ఎక్స్‌గ్రేషియాను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాలన్నారు. మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో తాత్కాలిక, శాశ్వత దివ్యాంగుల నిర్ధాణ పద్ధతిని పునరుద్ధరించాన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోని కల్లు గీత వృత్తిలో ఉన్న కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని, నీర



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న పబ్బు వీరస్వామి

స్కీమ్‌ను సహకార సంఘాల ద్వారా అమలు చేయాలని, పెన్షన్ రూ.5వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. 560 జీవో ప్రకారం సొసైటీలకు భూమి, దుకాణాలకు స్థలాలు, సంక్షేమ నిధులు కేటాయించాలన్నారు. పెన్షన్ దరఖాస్తులు, గుర్తింపు కార్డుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిలా ఆర్గనైజింగ్ కార్యదర్శి సురిగి చలపతి, నాయకులు పల్లె శంకర్, చింతపల్లి పుల్లయ్య, కుంభం జయరాములు, జోగు సురేందర్, గంట నాగేష్, మారగొని మల్లయ్య బొడిగ బక్క శెట్టి, వనం వెంకన్న, కర్నాటి వెంకటేష్, దోతి పందరి, మిద్దెల రామలింగయ్య, బొడిగె సత్తయ్య, ఉయ్యాల చంద్రయ్య, లెనిన్, కట్కూరి వెంకన్న, బోయపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతన జీవోను సవరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జి.నాగయ్య

నల్లగొండ రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవోను సవరించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో మంగళవారం నిర్వహించిన సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013 నుంచి గడిచిన 12 ఏళ్లలో కనీస వేతనాల జీవోను సవరించలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రెండేళ్లకు జీవోను సవరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుక వచ్చిన భూభారతి చట్టంతో పేద, దళిత, గిరిజనులకు న్యాయం జరగలేదన్నారు. సమావేశంలో సంఘం నాయకులు బొజ్జ చిన వెంకులు, నారి ఐలయ్య, సరోజ, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలి

● సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్



ట్రాక్టర్ ట్రాలీ బోరెంకు షీక్ కొట్టి వడ్లను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

మిర్యాలగూడ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ రైస్ మిల్లర్లను కోరారు. యాద్గార్‌పల్లి రోడ్డులో రైస్‌మిల్లుల వద్ద ధాన్యం కొనుగోలు తీరును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్య రైసుమిల్లులో మిల్లర్స్ అసోసియేషన్ నాయకులతో చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ప్రతిరోజు రైస్‌మిల్లులను తనిఖీ చేసి రైతులకు లభిస్తున్న ధరను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. రైతులు తెచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలన్నారు. ప్రస్తుతం మిల్లర్లు మద్దతు ధర కంటే ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఇలాగే కొనుగోలు చేయాలని అన్నారు. ఇప్పటి వరకు మిల్లర్లు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని మరో 4 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు సంసిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఉదయం 6 గంటల నుంచి ధాన్యం దిగుమతి చేసుకోవాలని అన్నారు. ఇతర జిల్లాల నుంచి ధాన్యం తెచ్చేవారు మిల్లుల్లో అమ్ముకోవచ్చునని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించ కూడదన్నారు. సమావేశంలో ఆయన వెంట మిర్యాలగూడ తహసీల్దార్ సురేష్ కుమార్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, గోళ్ల రామ్‌శేఖర్, సూర్య రైస్ ఇండస్ట్రీస్ మోహన్‌రావు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందేలా చూడాలి

తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో వందల ఎకరాలు నేలమట్టం కాగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం వివరాలు నమోదు చేయలేదని అన్నారు.వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టం అంచనా వేసి పరిహారం అందేలా చూడాలన్నారు. కార్యక్రమం లో నాయకులు పచ్చిపాల లింగయ్య, ఆశీర్వాదం, ఉపేందర్, బాలకృష్ణ, సతీష్, వెంకటయ్య, మట్టయ్య, రవీందర్, నాగు నాయక్, వెంకన్న, రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ పైప్‌లైన్లలో తలెత్తిన లోపాల కారణంగా పట్టణానికి జరిగే తాగు నీటి సరఫరాలో అంతరాయం కలిగినట్లు మునిసిపల్ కమిషనర్ గణవేణి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ పట్టణ శివారులోని రాంనగర్ బ్రిడ్జీ వద్ద పైప్‌లైన్లకు పగుళ్లు ఏర్పడగా మరమ్మతు చేపట్టామన్నారు. ఈ నేపథ్యంలో బుధ, గురువారం పట్టణానికి తాగునీటి సరఫరా జరగదని, ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

● వివరాలు వెల్లడించి సహకరించాలి..

పట్టణంలోని గృహ, వాణిజ్య సముదాయాల యజమానులు తమ వివరాలు వెల్లడించి సహకరించాలని కమిషనర్ శ్రీనివాస్ కోరారు. నీటి పన్ను గణాంకాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నామని, ఇందుకుతమ సిబ్బంది పట్టణంలోని నల్లాలు, వాటి యజమానుల వివరాలు సేకరిస్తారన్నారు. నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ఈ ప్రక్రియ సాగుతుందన్నారు.

తాళం వేసిన ఇళ్లలో చోరీ



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

దామరచర్ల, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొత్తలపాలెం, కల్లేపల్లి గ్రామాల్లో మంగళవారం తాళం వేసిన ఇళ్లలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొత్తలపాలానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ పడిగపాటి గోవిందరెడ్డి విధుల్లోకి వెళ్లగా భార్య అరుణ ఇంటికి తాళం వేసి ఉదయం 10గంటల మిర్యాలగూడకు వెళ్లారు. 11గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనుక నుంచి ప్రవేశించి బీరువాలో ఉన్న 12తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. మధ్యాహ్నం అరుణ ఇంటికి వచ్చి చూడగా చోరీ జరిగిన విషయం గ్రహించారు. అలాగే కల్లేపల్లిలోని భూక్యా కిష్టు ఇంట్లోకి ప్రవేశించి దొంగలు తులంన్నర బంగారం, రూ.42వేల నగదు చోరీ చేశారు. సమాచారం తెలుసుకున్న మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ.ప్రసాద్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డిలు చోరీ జరిగిన ఇళ్లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకూడదని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

ఆడపిల్లల విక్రయం చట్టరీత్యా నేరం

నేరేడుగొమ్ము, నవంబరు11(ఆంధ్రజ్యోతి): కడుపులో పుట్టిన బిడ్డను విక్రయించే హక్కు తల్లిదండ్రులకు లేదని, ఆడపిల్లల విక్రయించడం చట్టరీత్యా నేరమని అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని జోడుబాయితండా గ్రామ పంచాయతీల్లో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో మొదటి, రెండో కాన్పుల్లో ఆడపిల్లలు ఉండి మూడో కాన్పు ఉన్న గర్భిణుల ఇంటికి వెళ్లి శిశు విక్రయాలు, చట్టబద్ధమైన దత్తత గురించి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ హెల్పర్ చిలిమి, ఏఎన్ఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

నేలవాలిన ఆశలు

(5వ పేజీ తరువాయి)

మిల్లు సామర్థ్యం అనుసరించి రోజుకు 50-100 ట్రాక్టర్ల ధాన్యం కొనుగోలు చేస్తుంది. అన్ని మిల్లులకు కలిపి రోజుకు ఐదువేల నుంచి పది వేల వరకు ట్రాక్టర్ల ధాన్యం అవసరం ఉంటుంది. గతంలో అంతకు మించిన ధాన్యం వచ్చేది. ప్రస్తుతం అంతా కలిపి 3 నుంచి 4వేల ట్రాక్టర్ల ధాన్యం రాకపోవడతో మిల్లర్లు రహదారులపై నిలబడి వాహనాలు నిలిపి ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. ధాన్యానికి మద్దతు ధర రూ.2,389కు కొనుగోలు చేస్తున్నారంటే ధాన్యంరాక ఎంత తగ్గిందో అర్థమవుతుంది. అయినా రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు. ఎకరం సాగుకు పెట్టుబడి రూ.35 వేల నుంచి రూ.40వేలు, కోత ఖర్చులు (3-4గంటల సమయం) రూ.10,500 నుంచి రూ.14వేలు మొత్తం ఇక మిగిలేది ఏమి ఉండదని, ఈ వానాకాలం కన్నీళ్లే మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తాత్కాలిక మరమ్మతులతోనే సరి

● అధ్వానంగా ముదిమాణిక్యం మేజర్ నిర్వహణ ● కూలిన రిటైనింగ్ వాల్, విరిగిన తూము గేట్ ● మరమ్మతులకు సకాలంలో ఖరారుకాని టెండర్లు ● ఆయకట్టు రైతుల ఇబ్బందులు

జిల్లాలోని ప్రధాన మేజర్లలో ఒకటైన మండలంలోని ముకుందాపురం వద్ద ఉన్న ముదిమాణిక్యం మేజర్ కాల్వల నిర్వహణ అధ్వానంగా తయారైంది. ఫలితంగా ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులపై అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో పనుల్లో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. రిటైనింగ్ వాల్ కూలినా, తూముల గేట్లు విరిగినా సకాలంలో మరమ్మతులు చేయడం లేదు. మొక్కుబడిగా తాత్కాలిక మరమ్మతులతోనే సరి పెడుతున్నారు. దీంతో రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారు.



ముదిమాణిక్యం మేజర్

(ఆంధ్రజ్యోతి-నిడమనూరు)

ముదిమాణిక్యం మేజర్ ద్వారా నిడమనూరు, త్రిపురారం, తిరుమలగిరిసాగర్, అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లోని 25వేల పైచిలుకు ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. ముదిమాణిక్యం మేజర్ కాల్వ ద్వారా ఆయకట్టుకు నిత్యం 410 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో 500 క్యూసెక్కుల వరకూ నీటిని విడుదల చేశారు. ఈ కాల్వ సుమారు 38కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. అయితే మేజర్ తూము ద్వారా నీటిని విడుదల చేసే సమయంలో రిటైనింగ్ వాల్ కూలి ఏడాది గడిచింది. గోడ కూలి అక్కడ గొయ్యి మాదిరిగా కన్పిస్తోంది. గత యాసంగి సీజన్‌లో కొంతకాలంగా గోడ ధ్వంసమవుతూ వచ్చింది. అధికారులు పర్యవేక్షించకపోవడంతో పూర్తిగా కూలిపోయి ప్రమాదకరంగా మారింది. ఇక్కడ రోజురోజుకూ మట్టి కుంగిపోతోంది. నీటిని విడుదల చేస్తున్న సమయంలోనే మేజర్ కాల్వ రిటైనింగ్ వాల్ కూలినా నేటికీ మరమ్మతులు ప్రారంభించలేదు. వేసవిలో ఎడమ కాల్వకు నీటిని నిలిపివేసినా మరమ్మతు పనులు ప్రారంభించలేదు. అంచనాలు, ప్రతిపాదనలు, పనుల మంజూరు, టెండర్లు ఖరారు అంటూ జాప్యం చేశారు. ఎట్టకేలకు టెండర్ ఖరారైనా కాల్వలకు నీటిని విడుదల చేయడంతో పనులు ప్రారంభించే పరిస్థితి లేదు. దీంతో అక్కడ గొయ్యి అలాగే ఉంది.

మొక్కుబడిగా మరమ్మతులు

కాల్వలకు నీటిని విడుదల చేసే సమయంలో మరమ్మతుల పనులు మొక్కుబడిగా చేస్తుండటంతో పనుల్లో నాణ్యత లోపిస్తోంది. దీంతో కొద్ది రోజులకే కాల్వలు దెబ్బతింటున్నాయి. కాల్వలు సరిగా లేకపోవడంతో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు సక్రమంగా అందడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన సాగర్ ప్రధాన కాల్వ ఆధునికీకరణ పనుల్లో భాగంగా కట్టకు ఇరువైపులా సీసీ లైనింగ్ పనులు చేపట్టారు. కానీ, పలుచోట్ల లైనింగ్ పనులు పూర్తిస్థాయిలో చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. అలా వదిలేసిన చోట్ల కాల్వ కట్టలు నీటి ఉధృతి కారణంగా కోతకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. కాల్వలు మరమ్మతులకు గురైతే సంబధిత అధికారులు సకాలంలో స్పందించకపోవడంతోనే ఈ దుస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. ప్రధాన కాల్వ కట్టకు లైనింగ్ అస్తవ్యస్తంగా ఉండటంతో రెండేళ్ల క్రితం ముప్పారం వద్ద కాల్వ కట్ట తెగి తీవ్ర నష్టం వాటిల్లింది. ఇకనైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని సకాలంలో రిటైనింగ్ వాల్ నిర్మించడంతో పాటు కొత్త గేట్లను అమర్చి పంట కాల్వలను పటిష్ఠం చేయాలని రైతులు కోరుతున్నారు.


రూ.80లక్షలతో మరమ్మతులు

ముదిమాణిక్యం మేజర్‌కు మరమ్మతులు చేసేందుకు రూ.80లక్షల అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించాం. కూలిన రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కూడా నిధులు మంజూరై టెండర్ ఖరారు కావడంతో పనులు మొదలు ప్రారంభిస్తాం. తూము గేటు విరిగినప్పటికీ రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం. వరి కోతలు పూర్తయ్యాక పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడతాం.

● కంటిపూడి అశోక్, ఎన్నెస్పీ ఏఈ

విరిగిన తూము గేటు

ముదిమాణిక్యం మేజర్‌కు నీటి విడుదల కోసం ప్రధాన కాల్వకు రెండు తూములు ఏర్పాటు చేశారు. అందులో ఒక తూములో గేటు(షట్టర్) విరిగి ముక్కలైంది. ఏళ్ల తరబడి నీటిలో ఉన్నందున షట్టర్ తుప్పు పట్టి విరిగి తూములో ఇరుక్కుపోయింది. దీంతో ఎత్తడానికి, దించడానికి వీలు కాలేదు. ఆ సమయంలో వరద వరి పొలాలను ముంచెత్తడంతో కోతలు చేసేవీలు లేక రైతులు ఆందోళన చెందారు. దీంతో గేటు మరమ్మతులు చేసేందుకు ప్రధాన కాల్వకు రెండు రోజులపాటు నీటి సరఫరాను నిలిపివేయాల్సి వచ్చింది. అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా, విరిగిన గేటు మరమ్మతులు పూర్తిస్థాయిలో చేయలేకపోయారు. తాత్కాలిక మరమ్మతులు చేసి మమ అనిపించారు. ఇదే గేటు ఐదేళ్ల క్రితం కూడా విరగడంతో చుట్టు పక్కల పొలాలు పూర్తిగా నీట మునిగి రైతులు నష్టపోయారు. అదే గేటును తిరిగి బిగించడంతో బలహీనమై మళ్లీ విరిగిందని రైతులు వాపోతున్నారు. గేట్ల మరమ్మతుల విషయంలో అధికారులు ముందుచూపుతో వ్యవహరించకపోవడం సమస్యగా మారింది. వేసవిలో నీటిని నిలిపివేసినప్పుడు మరమ్మతులు చేయాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో తరచూ సమస్యలు ఎదురవుతున్నాయి.



కూలిన ముదిమాణిక్యం మేజర్ రిటైనింగ్ గోడ

ధాన్యం కొనుగోలు కేంద్రంలో విజిలెన్స్ తనిఖీలు



కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

మిర్యాలగూడ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం విజిలెన్స్ డిఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం మార్కెట్ యార్డులో పిఏసిఎస్ కేంద్రాన్ని విజిలెన్స్ డిఎస్పీ యాదగిరి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రంలో వున్న రైతులను వద్దకు వెళ్లి వివరాలు అడగి తెలుసుకున్నారు. మ్యాచర్ యంత్రాలను, కాంటాలను పరిశీలించారు. అనంతరం ఐకేపి కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయకుండానే ట్రక్ షీటు ఇచ్చిన విషయమై విచారణ జరిపారు. కొనుగోలు కేంద్రానికి మొదటగా వచ్చిన రైతులనుంచి వివరాలు సేకరించారు. సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని డీఎస్పీ యాదగిరి తెలిపారు.

సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నిడమనూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం జరిగిన సీఐటీయూ మండల సర్వసభ్య సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణతో కలిసి మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ ఏర్పాటు చేసిందని ఆరోపించారు. కేంద్రం విధానాలు పెట్టుబడిదారులకు మరింత ఊతమిస్తున్నాయని విమర్శించారు. ఈనెల 29, 30 తేదీల్లో నల్లగొండలో జరిగే సంఘం మహాసభల్లో కార్మికవర్గ సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఈనెల 26న దేశవ్యాప్తంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మండల సీఐటీయూ కన్వీనర్‌గా కొమాండ్ల గుర్వయ్యను ప్రకటించారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, కోరే రమేష్, వింజమూరి శివ, బొడ్డు లింగయ్య, బాలనారాయణ, చిత్రం శ్రీను, మోక్షిత్, గోలి లక్ష్మీనారాయణ, వింజమూరి ఉదయ్, కోటయ్య, ధనమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

త్రిపురారం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని డీఈవో బొల్లారం భిక్షపతి అన్నారు. మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పెద్దదేవులపల్లి, మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాల, కంపాసాగర్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నైపుణ్యం సాధించేలా చూడాలన్నారు. సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులకు అందరూ సకాలంలో హజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలన్నారు. గత సంవత్సరం ఇంటర్ మీడియట్ పరీక్షల్లో మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం తగ్గడంపై సమీక్ష నిర్వహించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, మల్లారెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యానవన శాఖ అధికారులు

మిర్యాలగూడ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రతి పీఏసీఎస్ పరిధిలో వంద ఎకరాల్లో రైతులు ఆయిల్‌పామ్‌ను సాగు చేసేవిధంగా చూడాలని మిర్యాలగూడ హార్టీకల్చర్ అధికారి షేక్ నసీమా కోరారు. మంగళవారం పీఏసీఎస్ ఆధ్వర్య ంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిర్యాల గూడలో 142 ఎకరాలు డివిజన్‌లో 750 ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. రైతులకు ఒక్క ఎకరానికి 57 మొక్కలు డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం సబ్సీడీ అందిస్తుందని అన్నారు. అదనంగా 4 ఏళ్ల వరకు ఆయిల్‌పామ్ సాగుకు ఎకరానికి రూ. 4,200 ప్రోత్సహంగా రైతు ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. ఆయిల్‌పామ్ సాగులోమూడు సంవత్సరాల నుంచి ఆదా యం మొదలై 30 ఏళ్ల వరకు లాభాలు పొందవచ్చునని అన్నారు. ఆయిల్‌పామ్ పంటలో అంతర్‌పంటలుగా మిర్చి, టమాట, మునగ, కూరగాయలు సాగు చేయవచ్చునని అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ పిఏసిఎస్ ఇంచార్జి కార్యదర్శి సతీష్, జూనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రజిత, పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, ఏఈఓ రమేష్, రైతులు గొంగటి సైదిరెడ్డి, శ్రీనియ్య, మల్లయ్య, నక్క రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

● దామరచర్ల: ఆయిల్‌పామ్ సాగుపై మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి రుషేంద్రమణి మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలన్నారు. కార్యక్రమానికి సుమారు వంద మంది రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో పోలు వెంకట్‌రెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు.

● గుర్రంపోడు: ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉద్యానవన పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సహకాలు ఇస్తుందన్నారు. ఆయిల్‌పామ్ పంటను దళారీల ప్రమేయంలేకుండా పతాంజలి కంపెనీ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి ప్రకాష్, శివకుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

గుర్రంపోడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదైంది. ఎస్ఐ పసుపులేటి మధు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన మంటిపల్లి శేఖర్ మద్యం సేవించి స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు గమనించి హెచ్చరించారు. దీంతో మద్యం మత్తులో ఉన్న శేఖర్ పోలీసులను దుర్భషలాడాడు. పోలీసులు శేఖర్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

‘చేనేత’కు దిక్కేదీ?

(5వ పేజీ తరువాయి)

మంత్రి జీవన్‌జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్షాబీమా యోజనా ఉన్నా అవి వాటితో ఆశించిన స్థాయిలో లబ్ధిచేకూరడం లేదు. సహకార, సహకారేతర రంగాల్లోని ప్రతి ఒక్కరికీ బీమా వర్తింపజేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన చేనేత అభయ హస్తం అందేలా చూడాలని కార్మికులు కోరుతున్నారు.

సహకార సంఘాల పదవీకాలం ముగిసి నాలుగేళ్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేనేత సహకార, పవర్‌లూమ్‌లకు మొత్తం 84 సహకార సంఘాలు ఉన్నాయి. అందులో 25,900 మంది కార్మికులు సభ్యులుగా ఉన్నారు. జిల్లాలో మొత్తం 44 చేనేత సహకార సంఘాలు, 7 పవర్‌లూమ్ సంఘాలు ఉన్నాయి. అందులో మొత్తం 18,852 మంది కార్మికులు ఉన్నారు. మగ్గం నేసే కార్మికులు 6,294 మంది ఉండగా, చేనేత అనుబంధ రంగంలో పనిచేస్తున్నవారు మరో 12,600 మంది ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 25 చేనేత సహకార సంఘాలు, ఐదు పవర్‌లూం సంఘాలు ఉన్నాయి. అందులో సుమారు 6,580 మంది కార్మికులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం మూడు చేనేత సహకార సంఘాలున్నాయి. అందులో 320 మంది కార్మికులు పనిచేస్తున్నారు. మగ్గం నేసే కార్మికులు 110 మంది ఉండగా, అనుబంధరంగంలోని కార్మికులు 210 మంది ఉన్నారు. ఈ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా వాయిదా వేస్తూ వస్తోంది. 2018లో ఎన్నికల నిర్వహణ కోసం సంఘాల్లో సభ్యత్వం కలిగిన వారందరికీ పాస్‌బుక్‌లు ఇచ్చి వాటి ఆధారంగా, ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను సైతం తయారు చేసింది. అయితే నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయలేదు. 2013 ఫిబ్రవరి 12న ప్రభుత్వం చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించి పర్సన్ ఇన్‌చార్జీలను నియమించింది. వారి గడువు కూడా 2018 ఫిబ్రవరి 12 నాటికే ముగిసింది. ఇప్పటికీ గడువు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ఎలాంటి ఆదేశాలు రాలేదని అధికారులు పేర్కొంటున్నారు.

20న సంఘటిత పోరు

చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలని, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న హైదరాబాద్‌లోని చేనేత కమిషనర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించేందుకు చేనేత అఖిలపక్షం నాయకులు, సంఘాలు సిద్ధమవుతున్నాయి.

ప్రధాన డిమాండ్లు ఇవే..

- సీఎం హామీ మేరకు రుణమాఫీ తక్షణం అమలు చేయాలి.
- జియోట్యాగ్ ఉన్న కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా ‘చేనేత భరోసా’ పథకం అమలు చేయాలి.
- పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలి.
- సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలి.
- కార్మికుల, సహకార సంఘాల్లో పేరుకుపోయిన వస్త్ర నిల్వలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.
- సహకార సంఘాలకు తక్షణం ఎన్నికలు నిర్వహించి, టెస్కోకు పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలి.
- మరణించిన చేనేత కార్మికులకు నేతన్న బీమా తక్షణమే అందజేయాలి.
- వస్త్రాలు, ముడి సరుకులైన నూలు, రంగులు, రసాయనాలు, చీరలపై జీఎస్టీ ఎత్తివేయాలి.
- కార్మికులకు ఇంటి స్థలంతోపాటు హౌస్ కమ్ వర్క్‌షెడ్‌లను ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించి ఇవ్వాలి.
- స్కూల్ యూనిఫామ్‌గా మగ్గాలపై నేసిన వాటినే అందించాలి.